

## వాన.. వరద

ఖమ్మంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన దృశ్యమాలిక

మధ్యపేజీలో...




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

మంగళవారం 03, సెప్టెంబర్ 2024 16 పేజీలు






- ఖమ్మంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సీఎం
- బాధితులను ఓదార్చి వారి కష్ట సుఖాలను తెలుసుకున్న సీఎం
- ప్రాథమిక అంచనా వ్యయం రూ.5438కోట్లు
- తక్షణ సహాయం కింద రూ.10వేలు ఆర్థిక సహాయం

# అండగా ఉంటా.. అధైర్యపడొద్దు

## సీఎం రేవంత్‌రెడ్డి





**ఖమ్మం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**
వరద ప్రభావిత బాధితులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరామర్శించారు. మీకు అండగా ఉంటానని ఎవరు కూడా అధైర్యపడాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్‌రెడ్డి వరద బాధితులకు భరోసానిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బాధితులను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, వరద బాధితులకు జరిగిన నష్టాన్ని ప్రాథమిక అంచనాగా రూ.5438కోట్లుగా నిర్ధారించినట్లు తెలిపారు. రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వరదలతో నష్టపోయిన వారికి అండగా ఉండేందుకు హైద్రాబాద్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి తొలుత సూర్యపేట జిల్లాలో పర్యటించారు. వరదలపై మోతెలో సమీక్ష నిర్వహించిన అనంతరం

2లో..



# మరో ముప్పు

## డేంజర్ బెల్స్ మోగిస్తున్న గోదావరి

- ప్రమాదపుటంచుల్లో ఎగువ ప్రాంత ప్రాజెక్టులు
- మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువగా వరద
- భారీ వర్షాలతో ఇప్పటికే జిల్లా జలమయం
- సహాయక చర్యల్లో అధికారులు నిమగ్నం
- గోదావరి వరద పెరిగితే మరింత ప్రమాదం

**భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త ప్రతినిధి :**
వరదలతో యావత్ జిల్లా ప్రజానికం అతలాకుతలమవుతున్న వేళ గోదావరి సైతం డేంజర్ బెల్స్ మోగిస్తోంది. సహాయక చర్యల్లో జిల్లా అధికార యంత్రాంగం నిమగ్నమైవున్న ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో గోదావరి కూడా గుబులు రేపుతుండటం ఆందోళనకు గురిచేస్తోంది. గోదావరి ఎగువ ప్రాంత ప్రాజెక్టులన్నీ నిండుకుండలను తలపిస్తున్నవేళ వరద పెరిగితే ఉధృతంగా ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. కనీవినీ ఎరుగని రీతిలో ఊళ్లన్నీ జలమయమైన తరుణంలో సహాయం కోసం భాదితులు వేచిచూస్తుండగా ఈ విపత్తుకు గోదావరి కూడా తోడైతే మరింత నష్టం జరిగే అవకాశం కనిపిస్తోంది. అయితే వాయుగుండం ప్రభావం తగ్గినట్లు వాతావరణ శాఖ ప్రకటించడం కొంత ఊరటనిస్తోంది.

2వ పేజీలో...



## గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

2వ పేజీలో...

- కలెక్టర్ జితేశ్ వి పాటిల్
- విద్యుత్ కనెక్షన్లు, మైక్‌ల ఏర్పాటుకు అధికారుల అనుమతి తీసుకోవాలి
- మట్టి ప్రతిమలకు ప్రాధాన్యతను ఇవ్వాలి
- పర్యావరణహితంగా ఉత్సవాలను జరుపుకోవాలని సూచన

# అండగా ఉంటా - అధైర్యపడొద్దు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఖమ్మం జిల్లాకు చేరుకున్నారు. నాయకున్‌గూడెం వద్ద పాలేరు కాలువ పొంగి రహదారులు తెగిపోవడంతో దానిని పరిశీలించారు. ఎడమ కాలువ గండి పడిన ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఖమ్మంకు చేరుకొని మున్నేరు వరదతో తీవ్ర నష్టానికి గురైన పోలేపల్లి, పెద్దతండ, బొక్కలగడ్డ, రాజీవ్‌గృహకల్ప తదితర ప్రాంతాల్లో ఆయన స్వయంగా పర్యటించి బాధితుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ గృహకల్పలో తురక కుమారి, గుడ్డేటి అన్నపూర్ణ బాధితుల ఇండ్లకు వెళ్లి స్వయంగా పరిశీలించారు.ఎవరు కూడా అధైర్యపడాల్సిన అవసరం లేదని ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని అభయమిస్తూ బాధితులను ఓదార్చారు. ఆకాల వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించి స్వయంగా బాధితుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రులతో కలిసి పాల్గొని దిశానిర్దేశం చేశారు.

**- ప్రధానమంత్రి వరద బాధితులను పరామర్శించాలి - సీఎం**

భారీ వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలను ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వయంగా పర్యటించి బాధితులను పరామర్శించాలని, తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఆకాల వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తంగా మారిందని దీనిని జాతీయ విపత్తుగా పరిగణించి తగిన ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్గొండ, వరంగల్ తదితర జిల్లాలో అపారమైన నష్టం వాటిల్లిందని ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 16 మంది ప్రాణాలు కోల్పోయారని సీఎంరేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక అంచనా ప్రకారం రూ.5438 కోట్ల ఆస్తినష్టం వాటిల్లినట్లు అంచనా వేశామని ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని ఇంకా వర్షాలు కురుస్తున్నాయని అదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. రాజకీయాలకు ఇది సమయం కాదని ప్రతిపక్ష పార్టీలు కలిసి ముందుకు రావాలని జరిగిన నష్టాన్ని ప్రధానమంత్రికి వివరించి తగిన ఆర్థిక సహాయం కావాలని కోరేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

**- అధికారులకు సెలవులు రద్దు -**

వచ్చే నాలుగైదు రోజులు అధికారులకు సెలవులు రద్దు చేయాలని అన్ని శాఖలు సమన్వయంతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు అండగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గత రెండు రోజులుగా కంటి మీద కునుకు లేకుండా సమీక్షలు నిర్వహిస్తూ సంబంధిత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, డిజాస్టర్ రెస్పాన్స్ కమీషనర్, కలెక్టర్లతో ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని అంతే కాకుండా క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు నల్గొండ, ఖమ్మం జిల్లాలో పర్యటించి బాధితులను కలుసుకొని వారిని ఓదార్చడం జరిగిందన్నారు. ఏ ఇంట్లో చూసినా తీవ్రమైన ఆస్తినష్టంజరిగిందని, టీవిలు, ఫ్రిజ్‌లు, బియ్యం,పప్పు,ఉప్పు,కట్టుకున్న బట్టలు, విలువైన సామాగ్రి మొత్తం తడిసి బురదమయం అయ్యాయని అటువంటి బాధితులకు అండగా నిలవాల్సిన సమయం అన్నారు. ప్రాణాలు కోల్పోయిన బాధితులకు 5లక్షల పరిహారం,పశువులు మృతి చెందితే వాటికి రూ.50వేలు ఆర్థిక సహాయం, గొర్రెలు,మేకలకు రూ.5వేలు చొప్పున పరిహారం ఇస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. పంట నష్టం వాటిల్లిన ఎకరాకు రూ.10వేలు చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు.వరద బాధితులకు తక్షణ సహాయం కింద వెంటనే రూ.10వేలు చెల్లించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఖమ్మంలో 34 క్యాంపులను ఏర్పాటు చేశామని వాటిల్లో బాధితులకు పునారావాసం కల్పిస్తున్నట్లు తెలిపారు.

**- కేసీఆర్ ఫాంహౌజ్‌కే పరిమితం -**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాంహౌజ్‌కే పరిమితం అయ్యారని ఆయన వచ్చి వరద బాధితులను పరామర్శించాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రతిపక్ష నేత ప్రజల్లో తిరగకుండా ఫాంహౌజ్‌కే పరిమితం కావడం విచారకరం అన్నారు. ఆయనను ప్రజలు ఇకపై ఫాంహౌజ్‌కే పరిమితం చేస్తారని విమర్శించారు.

**- విదేశాల్లో ఎంజాయ్ చేయండి విమర్శలు మానండి -**

**- కేటీఆర్‌కు రేవంత్‌రెడ్డి చురకలు -**

భారీ వర్షాలు కురుస్తూ ఆపార నష్టాన్ని చవిచూస్తుంటే కేటిఆర్ అమెరికా పర్యటనలు ఎంజాయ్ చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు సహాయం చేయకపోగా సోషల్ మీడియాలో విమర్శలు చేస్తూ ఖమ్మం జిల్లాలో మంత్రులు పర్యటన చేయడం లేదని ఆవాస్తవాలు గుప్పించడం సరికాదన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు స్వయంగా పర్యటిస్తూ బాధితులకు అండగా ఉంటే అది తెలుసుకోలేని కేటిఆర్ ట్విట్టర్‌లో పోస్టింగ్‌లు పెడుతూ మంత్రులు ఎవరు పట్టించుకోవడం లేదని విమర్శలు చేయడం సరికాదన్నారు. మీకు చేతనైతే వెయ్యి కోట్లో, 2వేల కోట్లో ప్రజలకు ఆర్థిక సహాయం చేయాలని వారికి అండగా నిలవాలని సూచించారు.కల్వకుంట్ల కుటుంబం చిల్లి గవ్వ కూడా ఇచ్చే పరిస్థితి లేదని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తనకు తోచిన సహాయాన్ని ప్రకటించారని కనీసం బాధితులకు అండగా నిలవాల్సిన ప్రతిపక్ష పార్టీ నేత పట్టించుకోకపోవడం బాధకరమన్నారు.చిల్లర రాజకీయాలు మానుకొని ప్రజలకు అండగా ఉండేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు వివిధ సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బాధితులకు అండగా ఉండాలని కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి వారికి బాసటగా నిలవాలని కోరారు. ఎవరైనా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్ని జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆదేశించారు.

ఏదైనా విపత్తు జరిగినప్పుడు కేంద్రం వైపు చూడకుండా రాష్ట్రంలోను ఫోర్స్‌ను ఏర్పాటు చేసుకొని 8 యూనిట్లను తయారు చేసుకొని ఒక్కొక్క యూనిట్‌కు 100 మంది సిబ్బంది ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు పాల్గొని మాట్లాడారు.

# మరో ముప్పు

**(మొదటి పేజీ తరువాయి..)**

భద్రాచలం వద్ద గోదావరి నది నేడు మరొకసారి ఉగ్రరూపం దాల్చనున్నట్లు తెలుస్తోంది. సోమవారం రాత్రి 8 గంటల వరకు సాధారణ స్థాయిలో ప్రవహిస్తున్న గోదావరి మంగళవారం ఉదయం నుంచి ఉధృతి స్థాయిలో గంట గంటకు ప్రమాదకరస్థాయిలో సాయంత్రానికి మొదటి ప్రమాద హెచ్చరిక 43 అడుగులను దాటి రెండవ ప్రమాద హెచ్చరికకు చేరువగా రావచ్చని అధికారులు అంచనాకు వచ్చారు. ఇప్పటికే భద్రాచలం గోదావరి నది పరివాహక ప్రాంతాలైన చర్ల, దుమ్ముగూడెం, మణుగూరు, పినపాక, అశ్వాపురం, బూర్గంపహాడ్ మండలాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ హెచ్చరించారు. అదేవిధంగా అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరం అయితే ఎటువంటి విపత్తు అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎందుకంటే ఈ సంవత్సరం ఇప్పటికి ఆగష్టు మాసం ప్రారంభంలో గోదావరి ఉగ్రరూపం దాల్చి మూడువ ప్రమాద హెచ్చరిక 53 అడుగులను దాటి ఏజెన్సీ ప్రాంతాలను జలదిగ్భంధంకు గురి చేసింది. అయినా కానీ ఎగువ ప్రాంతంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి దిగువ ప్రాంతానికి వరద నీటిని విడుదల చేసిన సంఘటన చోటుచేసుకోలేదు. కానీ గత నాలుగు రోజుల నుంచి శ్రీరాంసాగర్ ఎగువ ప్రాంతమైన మహారాష్ట్రలోని నాందేడ్, లాథూర్, బీథర్, ఉస్మానాబాద్, పర్భానీ, తెలంగాణలోని అదిలాబాద్, నిర్మల్, నిజమాబాద్, కామారెడ్డి, జగిత్యాల జిల్లాలలో భారీ వర్షాలు కురవడంతో వాగులు, ఉప్పొంగి గోదావరి ఉపనదులైన మంజీరా, పెన్‌గంగా నదుల నుండి భారీ స్థాయిలో గోదావరికి వరద నీరు చేరింది. మంచిర్యాల వద్ద కడెం ప్రాజెక్టు గత రెండు రోజుల నుంచి ప్రమాద స్థాయికి చేరుకోవడంతో ప్రాజెక్టు 10 గేట్లను ఎత్తి దిగువ స్థాయికి నీటిని విడుదల చేస్తున్నారు. సోమవారం శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన 40 గేట్లను ఎత్తి సుమారు 9లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరి దిగువ ప్రాంతానికి విడుదల చేశారు. అదేవిధంగా లక్ష్మీబ్యారేజీ నుండి సోమవారం సాయంత్రం ప్రాజెక్టు పూర్తిస్థాయి గేట్లు 85 ఎత్తి 6,79,900 క్యూసెక్కుల నీటిని, సరస్వతి బ్యారేజీ ప్రాజెక్టు పూర్తి స్థాయి గేట్లు 66 ఎత్తి 6,92,030 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి విడుదల చేస్తున్నారు. అయితే శ్రీరాంసాగర్, మేడిగడ్డ, సరస్వతి ప్రాజెక్టుల నుంచి బారీ స్థాయిలో వరద నీరు రావడంతో కాళేశ్వరం పుష్కరఘాట్‌ల వద్ద ఒకటవ ప్రమాద హెచ్చరికకకు చేరువలో ప్రవహిస్తుంది. దీంతో ఇటు ములుగు జిల్లా, అటు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ నది పరివాహక ప్రాంత ప్రజలను, అధికారులను అప్రమత్తం చేశారు. ఇంతటి భారీ స్థాయిలో వరద నీరు గోదావరి దిగువ ప్రాంతానికి ప్రవహించి పేరూరు వద్ద సోమవారం రాత్రి 8 గంటలకు 12.200 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తూ మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువలో కొనసాగుతుంది. పేరూరు, ఏటూరునాగారం వద్ద గోదావరి ఉధృతి గంటగంటకు 0.2 మీటర్ల చొప్పున పెరుగుతూ నది పరివాహక ప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుంది. దీనికి తోడు ఛత్తీస్‌ఘడ్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు ఉప్పొంగిన తాలిపేరు ప్రాజెక్టు 25 గేట్లను ఎత్తి 17,697 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తూ గోదావరిలోకి కలుస్తుంది. దీంతో మరొకసారి భద్రాచలం వద్ద గోదావరి ఉప్పొంగి ముంపు తప్పదు అనే అంచనాలకు అధికారులు వచ్చారు. నేటి ఉదయం నుంచి అంచెలంచెలుగా వేగవంతంగా గోదావరి పెరిగి మరోసారి ఏజెన్సీ ప్రాంతం అష్టదిగ్భందానికి గురయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి ఎగువ ప్రాంతంలో ప్రవహించే ప్రతి నీటి బిందువు నేరుగా గోదావరిలో ప్రవహించి భద్రాచలం వద్దకు చేరుకుంటుంది. ఇక్కడి నుండి నేరుగా ఆంధ్ర సరిహద్దు ప్రాంతాలైన కూనవరం మీదుగా ధవళేశ్వరం చేరుకుంటుంది. అయితే ఈ తరుణంలో తరుచూ కూనవరం వద్ద ఛత్తీస్‌ఘడ్ నుంచి వచ్చే శబరి నది ఎగపోటు వేసి గోదావరి ప్రవాహాన్ని అడ్డుకోవడం, దాంతో భద్రాచలం వద్ద మరింత వరద పెరుగుతుంది. కానీ ప్రస్తుతం శబరి నది చింతూరు వద్ద 27 అడుగుల ఎత్తులో నిలకడగా ప్రవహిస్తుంది. దీంతో గోదావరి ముంపు ప్రమాదం ఉండకపోవచ్చునని కొంతమంది అధికారులు అంచనా వేస్తున్నారు.

**-నది పరివాహక ప్రాంత రైతుల గుండెల్లో గుబులు**

గోదావరి నది పరివాహక ప్రాంత రైతులు ప్రతి సంవత్సరం గోదావరి వరదలను దృష్టిలో ఉంచుకుని జూన్, జూలై, ఆగష్టు నెలల్లో సంబవించే వరదల అనంతరం ఆగష్టు మూడవ వారం నుండి పంటలను వేయడం కొనసాగిస్తుంటారు. ఈ సంవత్సరం ఆగష్టు మొదటి వారంలోనే గోదావరి వరదలు సంబవించి శాంతించడంతో ముందుగానే రైతులు వ్యవసాయ పనులను మొదలుపెట్టి నది పరివాహక ప్రాంతాల్లో పత్తి, మిర్చి వంటి పంటలను సాగు చేస్తున్నారు. వరదల ఘండం తప్పింది. ఇక మన పంటలకు డోకా లేదు అని ధైర్యంగా వ్యవసాయం కొనసాగిస్తున్న రైతులకు బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురవడం, మరొక సారి గోదావరి ఉప్పొంగుతుందనే సమాచారంతో కంటిమీద కునుకు లేకుండా రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఎటువంటి వార్త వినాల్సి వస్తుందా, వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన భూములు ఎంత వరకు ముంచి పోతుందో ఈ గోదావరి అని భయభ్రాంతులకు గురవుతున్నారు.

## గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్2 - ప్రభాతవార్త:**

గణేశ్ నవరాత్రుల ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఆధ్యాత్మికత, పర్యావరణహితంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. గణేశ నవరాత్రుల ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై సోమవారం కలెక్టరేట్‌లో రెవిన్యూ, పోలీసు, పంచాయతీ, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, భద్రాచలం ఏఎస్పీ అంకిత్‌కుమార్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీపీఓ చంద్రమౌళి, డీఎంహెచ్‌ఓ భాస్కర్ నాయక్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేశ్, ఆర్డీవోలు మధు, దామోదర్, భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు అన్ని గణేశ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకొవాలన్నారు. పూర్తి వివరాలను అందిస్తే ఉత్సవాలను వైభవంగా నిర్వహించుకోడానికి సమాచారం ఉపయోగపడుతుందన్నారు. మండపాల నిర్వాహకులతో అధికారులు మండలస్థాయి సమావేశాలను నిర్వహించాలన్నారు. విద్యుత్ కనెక్షన్లకు విద్యుత్‌శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విద్యుత్ అధికారులు మండపాల్లో విద్యుత్ కనెక్షన్లను పరిశీలించాలన్నారు. ఎలాంటి ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా మొదటిరోజు నుంచి నిమజ్జనం వరకు తగిన చర్యలు చేపట్టాలన్నారు.

విద్యుత్ తీగలకు తగలకుండా విగ్రహాలను తగిన ఎత్తులో ఏర్పాటు చేసుకోవాలన్నారు. మైక్‌ల ఏర్పాటుకు పోలీసుశాఖ అనుమతులను తీసుకోవాలన్నారు. ఇతర జిల్లాల నుంచి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన రూట్‌మ్యాప్‌లను సిద్ధం చేయాలన్నారు. ఆయా రూట్‌లలో అవసరమైన చోట్ల రోడ్లను మరమ్మత్తులు చేపట్టి వెంటనే పూర్తిచేయాలన్నారు. విగ్రహాల తరలింపుకు ఉపయోగించే వాహానాలు రవాణాశాఖ అధికారి నుంచి ధృవీకరణ తీసుకోవాలన్నారు. నిమజ్జనం సజావుగా సాగేలా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. ఉత్సవాల్లో భక్తిపాటలను మాత్రమే వినిపించాలని, ఇతర మతాలు, వర్గాల మనోభావాలను పరస్పరం గౌరవించుకోవాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు అప్రమత్తంగా వ్యవహారించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. నిమజ్జనానికి క్రేన్లను వినియోగించాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో ఉత్సవాలను ఆనందోత్సహాలతో జరుపుకోవాలని సూచించారు.

మట్టి గణపతి ప్రతిమలకు పూజించాలని తద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటునందించాలన్నారు. మండపాల్లో ప్లాస్టిక్ వస్తువులను వినియోగించవద్దని, ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని గుర్తించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను పంపిణి చేస్తామన్నారు. మండపాల్లో వ్యర్థాల నిర్వహణకు డస్ట్‌బిన్‌లను వినియోగించాలని సూచించారు.

# తుఫాన్‌దాటికి అతలాకుతలం

-ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,అలుగులు
-వందల ఎకరాల్లో నీటమునిగిన పంటలు
-దిక్కుతోచని స్థితిలో బాదితులు
-బొప్పారం ప్రజలకు భోజన ఏర్పాట్లు చేసిన రెవెన్యూఅధికారులు



**చింతకాని,సెప్టెంబర్2ప్రభాతవార్త**

మండలంలో గ్రామాలన్ని ఎక్కడికక్కడ రహదారులు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వందల ఎకరాలలో వరిపంట వరదనీటిలో మునిగిపోయాయి, తుఫాన్‌దాటికి మండలంలో ప్రధాన రహదారులుసైతం తెగిపోయి జనజీవనం రవాణా వ్యవస్థ స్థంబించిపోయి అతలాకుతలమైంది. మునుపెన్నడూ లేనివిధంగా కుండపోతవర్షాలతో వాడలనీ జలమయమై పోయాయా, ప్రజలు ఇంటినుండి బయటకు వెళ్ళే పరిస్థితి లేకుండాపోయింది. గడిచిన రెండు రోజులుగా ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు,వంకలు పొంగి పొర్లుతున్నాయి. తుమ్మలమ్మవాగు పరివాహక ప్రాంతాలలో వేసి వందలాది ఎకరాల వరిపంట నీటిమునిగిపోయింది. దీనివలన భారీస్థాయిలో రైతులకు తీవ్రనష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు., అంతేకాకుండా వర్షప్రభావంతో ఇల్లుకూలిపోయి ఇండ్లలోకి భారీగా నీరుచేరి చాలామంది ప్రజలు దిక్కుతోచనిస్థితిలో విలపిస్తున్నారు. రాఘువాపురం గ్రామంలో గరిటాలమల్లేశ్వరరావు అనే వ్యక్తి తెల్లవారుజామున 6గంటల సమయంలో మట్టితో కట్టుకున్న ఇల్లు నేలమట్టమయిన సంగతి తెలిసిందే. దీంతో ఇద్దరుపిల్లలతల్లి భార్య కుటుంబసభ్యులందరూ రోడ్డునపడ్డారు. చింతకాని మండల కేంద్రంలో ఉసికలలక్ష్మి అనే మహిళ ఇంట్లోకి భారీగా వరదనీరుచేరి రాత్రంత నిద్రలేకుండా గడిపిన పరిస్థితి. ఇదే విధంగా మున్నేరు వరద ఉధృతంగా ప్రవహిస్తుండడంతో బొప్పారం ఎస్సీకాలనీలో మున్నేరువరదనీరు చేరింది. దీంతో చింతకాని తహాశీల్దార్ కూరపాటి అనంతరాజు ఆధ్వర్యంలో వాళ్ళకి గడిచిన మూడురోజుల నుండి ఆహారాన్ని రెవెన్యూ అధికారులు అందచేస్తున్నారు. ఎస్ఐ షేక్‌నాగుల్‌మీరా రాత్రి సమయంలో ఇంటింటికి తిరిగి సహాయకచర్యలు చేపట్టారు. బాదితులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకున్నారు. ఖమ్మంనుండి బోనకల్ వెళ్ళే రహదారిపై భారీవృక్షం నేలకొరగడంతో పోలీస్‌యంత్రాంగం రాకపోకలకు అంతరాయం లేకుండా దానిని తొలగించారు. నాగులవంచ సమీపంలో బండ్రేవాగు ఉగ్రరూపందాల్చిన సమయంలో ఖమ్మం-బోనకల్ రహదారి రాకపోకలు బంద్‌చేసారు. నేరడ-చింతకాని బంధంవాగు ఉధృతంగా ప్రవహించడంతో ఈగ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపో యాయి. ఎస్ఐ షేక్‌నాగూల్‌మీరా, నాయబ్ తహాశీల్దార్ వీరభద్రనాయక్, వైద్యాధికారి డా.అల్తాఫ్, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్,బాబు, రెవెన్యూఆర్ఐలు సోయారఘు,వరదప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు.

# సీఎస్ఐ పాఠశాల పునరుద్ధరణకు కలెక్టర్ ఆదేశాలు



వార్త ప్రభావం
-జిల్లా కలెక్టర్‌ను కలిసి ప్రజావాణిలో విన్నవించుకున్న లక్ష్మీనగరం గ్రామస్తులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న సీఎస్ఐ ప్రాథమిక పాఠశాల గత కొన్ని నెలలుగా తెరుచుకోకపోవడంపై ఆగష్టు 31వ తేదీన "పాఠశాల తెరవరు ... ప్రభుత్వానికి ఇవ్వరు" అనే శీర్షికన వార్త పత్రికలో కథనం ప్రచురించడం జరిగింది. ఈ కథనంపై లక్ష్మీనగరం గ్రామస్తులు స్పందించి సోమవారం జరిగిన సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వీ.పాటిల్‌ను కలిసి లక్ష్మీనగరంలో సీఎస్ఐ పాఠశాల దుస్థితిపై వార్త పత్రికలో వచ్చిన కథనాన్ని చూపించారు. అనంతరం పాఠశాలను పునరుద్దరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు గ్రామస్తులు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. దీంతో వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ డీఈవోకు విచారణ నిమిత్తం వినతిపత్రాన్ని పంపించి పాఠశాల పునఃరుద్ధరణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీఎస్ఐ యాజమాన్యం ఆ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించకపోవడంతో పాఠశాల తెరుచుకోవడం లేదని దుమ్ముగూడెం ఎంఈవో ద్వారా




తెలుసుకున్న డీఈవో కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ పాఠశాలకు డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయుడిని నియమించి పాఠశాలను పునఃప్రారంభించేలా చర్యలు చేపట్టాలని డీఈవో దుమ్ముగూడెం మండల ఎంఈవోను ఆదేశించారు. పేద విద్యార్థులు అభ్యసించే ప్రాథమిక విద్య ఇన్ని రోజులు పాఠశాల తెరుచుకోకపోవడంతో ప్రాథమిక విద్యకు దూరమయ్యారు. ఇకనైనా పాఠశాల సక్రమంగా నడిపించి డ్రాప్ అవుట్ అయిన పిల్లలను పాఠశాలలో చేర్పించి పాఠశాల సక్రమంగా నడిచేలా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రజావాణిలో కలెక్టర్ కలిసిన వారిలో లక్ష్మీనగరం గ్రామస్తులు ఎం.డీ.అక్బర్, గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, వీరేందర్, డింగి కన్నా, పిలకా వెంకటరమణారెడ్డి, కణితి రాముడు, పిలకా నాగేందర్‌రెడ్డి, శివకాంత్‌రెడ్డి, నరేంద్ర, ఇల్లాడి వెంకటేశ్వరరావు, పొడకలపల్లి శ్రీను, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.




## యాక్సిడెంట్ కేసులో ఏడాది జైలు శిక్ష

**ఖమ్మం లీగల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**

మెదక్ జిల్లాకు చెందిన జిల్లానికి రోడ్ యాక్సిడెంట్ కేసులో 1సంవత్సరం జైలు శిక్షతో పాటు జరిమానా రెండు వేల రూపాయలను విధిస్తూ ఖమ్మం రెండవ అదనపు మెజిస్ట్రేట్ కోర్టు న్యాయాదికారి ఏపూరి బిందు ప్రియా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 17.01.2015 నాడ పిర్యాది కొక్కిరేణి గ్రామానికి చెందిన గుంతేటి రవికుమార్ కథనం ప్రకారం గుంతేటి వెంకటేశ్వర్లు ఇతరల ఆటోలో ప్రయాణిస్తున్నారు. నిందితుడు అయిన వ్యాన్ డ్రైవర్ వ్యాన్‌ను అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి ఒకరి మృతికి కారణం అయినాడని ఖమ్మంరూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసినారు. అట్టి కేసును విచారించిన న్యాయమూర్తి నిందితుడిపై నేరం రుజువు కావడంతో పై విధంగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

## హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

- కలెక్టరేట్ ఎదుట ధర్నా

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:**



జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని, ప్రభుత్వ ప్రాతమిక వైద్య శాలల్లో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా పరీక్షలు చేయాలని, ప్లేట్‌లెట్ మిషన్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ వ్యవసాయ కారఇ్మక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి వినతి పత్రాన్ని అందించారు. జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, చికెన్‌గున్యా జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శెట్టి వినోద, మర్మం చంద్రయ్య, తేజావత్ వెంకన్న, కోట బాలకృష్ణ, సిద్దెల రాములు, రఘు, జబ్బ సంధ్యారాణి, నాగదుర్గ, రుహీనా, మెస్సు రామకోటమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

## నిరుపేద మృతదేహానికి అంత్యక్రియలు

**మధిర సెప్టెంబర్ 02, ప్రభాతవార్త :**

రిక్షా తొక్కుకొని జీవనం సాగిస్తున్న పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీకి చెందిన కుంచెం నాగయ్య(65) మృతి చెందడంతో దాతల సహాయంతో ఆర్కే ఫౌండేషన్ బాధ్యులు రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలు నిర్వహించటానికి కూడా స్తోమతలేని పేద కుటుంబానికి ఆసరాగా భారీ వర్షాలు కారణంగా అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా స్థలం లేని పరిస్థితులలో వేరేగ్రామంలో వారి సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు. 21వ వార్డు కౌన్సిలర్ యర్రగుంట లక్ష్మీరమేష్, కందుల రాంబాబు, గౌస్‌లు ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూటీం వారికి తెలియజేసి అంత్యక్రియలను దాతల సహకారంతో నిర్వహించారు. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కొఠారి రాఘవరావు, ఆర్కే ఫౌండేషన్ ఛైర్మన్ ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ ,జ్యోతి, సుదర్శన్, మునుగోటి నరసింహారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## లాడ్జిలను ఆకస్మికంగా తనిఖీలు చేసిన ఏఎస్పీ

**భద్రాచలం ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని పలు లాడ్జిలను భద్రాచం ఏఎస్పీ అంకిత్ కుమార్ సోమవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. లాడ్జి పరిసరాలు స్పష్టంగా కనిపించేలా తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనుమానాస్పదులు లాడ్జిల్లో బస చేసిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. లాడ్జీల్లో బస చేసే యాత్రికుల వద్ద సరైన ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని, అందరి వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వవద్దన్నారు. అనుమానితుల వివరాలను వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వైద్యుడి నిర్లక్ష్యం వల్లనే నా కుమారుడు చనిపోయాడు

**- సరైన వైద్యం అందించకపోవడంతోనే కొడుకును కోల్పోయాను**

**- జిల్లా ఎస్పీని కలిసిన మంద వెంకటేశ్వర్లు**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 2 – ప్రభాతవార్త:



పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గత ఏడాది సెప్టెంబర్ 10వ తేదీన డెంగ్యూ జ్వరం వచ్చిందని నేను, నా కుమారుడు ఆస్పత్రిలో చేరగా... సదరు వైద్యుడి నిర్లక్ష్యం వల్లే నా కుమారుడు మంద రాకేష్ (25) మృతి చెందినట్లు తండ్రి మంద వెంకటేశ్వర్లు ఆరోపించారు. సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజును కలిసి విన్నవించారు. ఈ విషయమై త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో తాను ఫిర్యాదు చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం దీని మీద కలెక్టర్ ఒక విచారణ కమిటీ వేసి రిపోర్టు ఇవ్వడం జరిగిందని, ఆ విచారణ రిపోర్టులో డాక్టర్ నిర్లక్ష్యపు ట్రీట్‌మెంట్ వల్లే మంద రాకేష్ చనిపోయాడని రిపోర్టు తేల్చి చెప్పిందని అన్నారు. నా కుమారుడి చావుకు కారణమైన ఆస్పత్రి వైద్యుడిపై నూతన చట్టాల ప్రకారం హత్య కేసు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, ఇంకొక బిడ్డ ఎవరు చనిపోకుండా ఉండాలంటే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కొత్తగూడెంలో డెంగ్యూ మరణాలు ఆగిపోవాలని డాక్టర్లు దయచేసి వైద్యాన్ని వ్యాపారమం చేయకుండా దైవంతో దైవ కార్యక్రమంతో సమానంగా వైద్య వృత్తిని చూడాలని అన్నారు. వైద్యం కోసం వెళ్లిన నా కొడుకును శవంలా చూపించారని, ఇలాంటి పరిస్థితికి ఎవరికీ రావొద్దన్నారు.తనకు అన్యాయం జరగిందని, న్యాయం చేయాలని కోరారు. ఈ ఎస్పీని కలిసిన వారిలో తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్, కూసపాటి శ్రీనివాస్, మంద హనుమంతు, చదలవాడ సూరి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు కల్వర్టను వెంటనే నిర్మించాలి

ఆళ్ళపల్లి సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:



ప్రకృతి కన్నెర్ర జేయడంతో మూడు రోజులుగా కురిసిన కుండపోత వర్షాలకు ప్రకృతి వైపరిత్యం వలన నష్టం వాటిలిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య అన్నారు.సోమవారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మండల పరిదిలోని గ్రామాలలో రోడ్లు కల్వర్టులు చెరువులు అలుగులు రైతన్నలు వేసిన పత్తి వరి మొక్కజోన్న పంటలను వర్షాలకు దెబ్బతిన్నాయని ఈ అకాల వర్షం అన్నదాతకు కన్నీరు మిగిల్చిందని అన్నారు.ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు జల్లేరు కిన్నెరసాని ఉగ్రరూపం దాల్చడంతో ఆళ్లపల్లి లక్ష్మీపురం గ్రామాల మద్య కల్వర్టు కుంగిపోయిందని ఏజెన్సీ గ్రామాలనుండి పట్టణప్రాంతాలకు వెళ్ళాలంటే రాయిపాడు గ్రామం కిన్నెర సాని వద్ద లో లెవల్ బ్రిజ్జీ సంపత్‌గర్ వద్ద స్మశాన వాటిక దగ్గర రోడ్డు కోట్టుక పోయిందని అనిశెట్టిపల్లి గ్రామంవద్ద పున్నెపువాగు లోలెవల్ సప్తా ఉండడంతో చినుకు పడితే చాలు లోలెవల్ ఉన్న బ్రిజ్జీలు సప్టాలు పైవరద ప్రవహించడంతో రెండు మూడు రోజులవరకు రాకపోకలు రవాణసౌకర్యం ఆగిపోవడంతో ఆదివాసి ప్రజలుకు అనేక ఇబ్బందులు పడవల్సిన పరిష్థితుల ఎర్పడుందని అకాల వర్షాల వలన లోలెవల్ బ్రిజ్జీలు సప్టాల పై వరద ప్రవాహలతో వరదలతో ముంచెత్తినప్పుడు రాకపోకలు రవాణసౌకర్యం లేకపోవడంతో ప్రాణాలసైతం పోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇవే కాకుండా మర్కోడు గ్రామంలో చెరువు అలుగు పడటంవలన వరద ప్రబాహంతో ఇండ్లలో నీరు చేరిందని ఇకనైన అధికారులు యుద్దప్రాతిపదికంగా జిల్లా అధికారులు స్పందించి అనిశెట్టిపల్లి నుండి ఆళ్లపల్లి మండలంలో ఉన్న గ్రామాలలో తెగిపోయిన రోడ్లు లోలెవల్ బ్రిజ్జీలు సప్టాలు కృంగిపోయిన కల్వర్టులు తెగిపోయిన చెరువు అలుగులు వెంటనే నిర్మించాలని నష్టపోయిన పంటలను అంచనా వేసి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కుండపోతతో కురిసినవర్షాలకు కూలిపోయిన ఇండ్లకు నష్టపరిహారం అంచనా వేసి

# నోటరీ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలి

**- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ**

కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 2 – ప్రభాతవార్త:

నోటరీ న్యాయవాదుల నియామకం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ కోరారు. సోమవారం బార్ మీటింగ్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో దాదాపు 40 వేల మంది న్యాయవాదులు ప్రాక్టీస్ చేస్తున్నారని, అందులో దాదాపు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన న్యాయవాదులు ఎక్కువగా ఉన్నారని, వారు పూర్తిగా వత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. 2011లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు విడుదల చేసిన నోటిఫికేషన్ తర్వాత నేటి వరకు రాష్ట్ర నోటరీ నోటిఫికేషన్ విడుదల చేయలేదని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమాలు, .పోరాటాలలో న్యాయవాదులు అత్యంత చురుకైన పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొని అనేక మంది న్యాయవాదులు ఉద్యమ కేసులు ఎదుర్కొని జైలుకు కూడా వెళ్లారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత పాలన వికేంద్రీకరణ జరిగిందని, 33 జిల్లాలో అనేక రెవెన్యూ డివిజన్లు, మండలాలు కొత్తగా ఏర్పడ్డాయని తెలిపారు. పెరిగిన జనాభా ప్రతిపదికన నోటరీ న్యాయవాదులు లేరని, వారి నియామకం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా న్యాయవాదుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ఈ 13 సంవత్సరాల కాలంలో నోటరీ నోటిఫికేషన్ లేక ఒక్క నోటరీ నియామకం కూడా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సీఎం, మంత్రులు స్పందించి తెలంగాణ న్యాయవాదులకు భరోసా కల్పించేలా నరోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూదిపాల రవికుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# వైఎస్ సేవలు చిరస్మరణీయం

జూలూరుపాడు, సెప్టెంబర్ 2 – ప్రభాతవార్త:



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కాంగ్రెస్ నాయకుడు లేళ్ల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ అన్నారు. సోమవారం వైఎస్ వర్ధంతిని పురస్కరించుకొని పాపకొల్లు క్రాస్‌రోడ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మనస్సులో ఇప్పటికీ చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. పాపకొల్లులో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని ఘనంగా జరుపు8కున్నారు. దేవాలయం సెంటర్‌లో వైఎస్ విగ్రహానికి కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు,. నవీన్ రాథోడ్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దుద్దుకూరి మధుసూధన్‌రావు, గోపు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, కోట కుమార్, రామిశెట్టి నాగేశ్వరరావు, ధర్మరాజుల వెంకట్, నారాయణ, గుగులోత్ శ్రీనివాసరావు, నిమ్మటూరి ముత్తయ్య, మద్దిశెట్టి వంశీ, భూక్యా అమృ తదితరులు పాల్గొన్నారు.




# పంజాబ్‌గడ్డ ఎనిమిదో వార్డులో మెడికల్ క్యాంపు

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 2 – ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 8వ వార్డు పంజాబ్‌గడ్డలో సోమవారం హెల్త్ క్యాంపును నిర్వహించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య ఆధ్వర్యంలో ఈ హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయించారు. 14 నంబర్ బస్తీ యూపీహెచ్‌సీ డాక్టర్ రాము పాల్గొని స్థానికులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాస్, వార్డు పెద్దలు పాటి మోహన్‌రావు, చప్పిటి కోటేశ్వరరావు, అంగన్‌వాడీ టీచర్లు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 2 – ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్దంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కోరారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. సామాన్యులకు ఒక చట్టం, డబ్బున్న బడాబాబులకు ఒక చట్టం అనేలా మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా 30వ వార్డు మధురబస్తీలో అనుమతులు లేకుండా అక్రమ సెల్లార్ నిర్మాణం చేస్తున్నా అనుమతులకు విరుద్దంగా నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. స్థల యజమాని రాజకీయ అండదండలు ఉన్నాయనే ధీమాతో జాతీయ రహదారిపై ఇసుక, కంకర, ఐరన్ రాడ్డులను రహదారిపై వేసినా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఇది సరైన పద్దతి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో గందం మల్లికార్జున్‌రావు, సుజాత, లత, మురళి పాల్గొన్నారు.

# లాభాల వాటా 35 శాతం ప్రకటించాలి

రుద్రంపూర్, సెప్టెంబర్ 2 – ప్రభాతవార్త:

సింగరేణి గత ఏడాది 2023–24 ఆర్థిక సంవత్సరంలో 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయిందని, దాదాపు నాలుగు వేల కోట్ల పైన లాభాలు వచ్చినట్లు ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారని, వచ్చిన లాభాల్లో 35 శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రంలు కోరారు. ఏరియా ఉపాధ్యక్షుడు గడప రాజయ్య ఆధ్వర్యంలో సోమవారం ఏరియా అధికారులను కలిసి వినతి పత్రాలు అందించారు. వెంటనే సీఎండీ దీనిపై స్పందించి కార్మికులకు లాభాల వాటాను ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాగితపు విజయకుమార్, రాసూరి శంకర్, రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు, అశోక్, రాజేందర్, రఫీ, నాగరాజు, కరీం, సత్యనారాయణ, సురేష్, రామకృష్ణ, కోటి, కృష్ణ, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా ఘననివాళులు

### -కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆద్వర్యంలో మహాఅన్నదానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



నిరుపేదల పాలిట మహనీయుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. సోమవారం మండల కేంద్రంలో వైఎస్సార్ 15వ వర్ధంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధంజలి ఘటిస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ఆరోగ్యశ్రీ, నిరుపేదల పిల్లలందరూ చదువుకునే ఉద్దేశంతో ఫీజు రియంబర్స్మెంట్, ప్రజల వద్దకే ఆరోగ్య సేవలను 108,104 ద్వారా పల్లె ప్రజలకు సదుపాయం, ఇలా ఎన్నో పథకాలను పేదల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన మహనీయుడు అని అన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్ళు, పలువురు తాజా, మాజీ ప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డా.వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

### -ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలకు అందించిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ఉద్ఘాటించారు. సోమవారం డా.వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని జూనియర్ కళాశాల సెంటర్‌లో గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనినవాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం మాట్లాడుతూ .. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైతు రుణమాఫీ, రైతులకు ఉచిత విద్యుత్, ఉచిత అంబులెన్స్ సేవలు, విద్యార్థులకు ఫీజు రియంబసర్స్మెంట్‌లను ప్రారంభించారని కొనియాడారు. ఆయన సేవలను ప్రజలు ఎప్పటికి స్మరించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, బోగాల శ్రీనివాసరెడ్డి, నర్రా రాము చుక్క సుధాకర్, భీమవరపు వెంకట్‌రెడ్డి, చేగొండి శ్రీనివాస్, చింతాడి రామకృష్ణ, పుల్లగిరి నాగేంద్ర, రసమళ్ళ రాము, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, మాచినేని భాను, దుర్గాప్రసాద్, కల్లూరి భాను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేవ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు ముత్యాల సృజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. అనంతరం భద్రాచలంలోని సరోజిని వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. తాళ్ళగొమ్మూరులో గ్రామపంచాయతీలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్యాల సాగర్, చల్లకోటి పూరచందర్రావు, ముత్యాల ప్రవీణ్, జమ్మి సాయిరాం, విక్రమాదిత్య, జైచరణ్, అక్షిత్, వాడపల్లి శ్రీను, పడల రామకృష్ణ, జలగం రామకృష్ణ, చిన్న శ్రీను, రత్నాల ఆనగేశ్వరరావు ,చల్లకోటి బలరాం, లోగాని రామకృష్ణ, దాసరి గోపాల్, మునవర్ లింగాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిస్తాయని కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ బీ.బ్లాక్ అధ్యక్షురాలు బలర్ల నాగమణి కొనియాడారు. దివంగత నేత 15వ వర్ధంతి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. పేద, బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన మహోన్నత వ్యక్తి డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, రూ.2కిలోల బియ్యం, ఇంఇరమ్మ గృహాలు వృద్ధాప్య, దివ్యాంగుల పెన్షన్ అందించిన ఘనత వైఎస్సార్‌దని పేర్కొన్నారు. నేటికి పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద నాగరాజు, లక్ష్మీనారాయణ,మహిళా నాయకురాళ్ళు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చింతలచెరువును పరిశీలించిన తహసిల్దార్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల పరిధిలో గల సంజీవరెడ్డిపాలెం దగ్గర ఉన్న చింతలచెరువుకు గండి పడే ప్రమాదం ఉందని స్థానిక రైతుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న బూర్గంపహాడ్ తహసిల్దార్ మహ్మద్ ముజాహిద్, ఆరై ముత్తయ్య తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకుని చింతలచెరువును పరిశీలంచి వెంటనే చర్యలు తీసుకునే విధంగా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ అధికారులతో పాటు బూర్గంపహాడ్ మండల మాజీ ఎంపీపీ కైపు రోషిఎడ్డి, రైతు ఇక్బాల్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ జన్మదిన వేడుకలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ప్రముఖ సినీ హీరో కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను భద్రాచలం పట్టణంలోని ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కూనవరం రోడ్డులో గల సరస్వతి శిశు మందిర్ ఆవరణంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. అనంతరం శిశుమందిర్‌లోని చిన్నారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పవన్‌కళ్యాణ్ అభిమానులు అడబాల వెంకటేశ్వర్లు, మణి, శ్రీను, బుడ్డి అవినాష్, సాయి, ప్రేమ్, సూరి, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్పీ

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని గోదావరి వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాల నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్ పరిశీలించారు. ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సంబందిత అధికారులకు సూచించారు. తగినన్ని క్రేన్‌లు లేదా పడవలను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ప్రతి సంవత్సరం వివిధ ప్రాంతాల నుంచి గోదావరి నిమజ్జనం చేసేందుకు వస్తున్న గణపతి విగ్రహాల సంఖ్య అంచనా ప్రకారం ఏర్పాట్లను ముమ్మరం చేయాలన్నారు. వినాయకుని ట్రాక్టర్‌ల కారణంగా పట్టణంలోని ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. ఏఎస్పీ వెంట ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం చెల్లించాలి

సారపాక, ప్రభాతవార్త :

మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షం వలన బూర్గంపహాడ్ మండలంలోని కృష్ణసాగర్ పంచాయతీ పరిధిలో బత్తులనగర్ గ్రామ రైతుల చేలలో పత్తి, వరి పంట సుమారు 50 ఎకరాల రైతులు నష్టపోయారని సీపీయం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు తెలియజేశారు. సోమవారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ప్రభుత్వం వెంటనే సదరు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, అధికారులు బత్తులనగరంలో సర్వే చేయాలని, నష్టపరిహారం త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సోందె గోవిందు, జలక లక్ష్మయ్య, కృష్ణ, కుర్స తిరుపతమ్మ, సోడే శాంత, పొడెం కోటయ్య, తదితరులు పాల్గొన్నారు

## పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త



జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పాల్వంచ జనసేన పార్టీ మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి ఆలయంలో, పెద్దమ్మతల్లి గుడిలో పూజలు చేశారు. అనంతరం వెంకటేశ్వర థియేటర్‌లో కేక్ కటింగ్ చేసి సంబురాలు జరుపుకున్నారు. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ దేవ గౌడ్, ముత్యాల వీరభద్రం, ఖాసీం, బాలాజీ, బాషా, సాయి పాల్గొన్నారు.

## రైతుల ఆత్మబంధువు వైఎస్ఆర్ : ఎమ్మెల్యే జారె

ములకలపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:

రైతుల ఆత్మబంధువు దివంగత మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ 15వ వర్ధంతిని జరుపగా పాల్గొన్న జారె వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ పాలన ఎన్నడూ తెలుగు ప్రజలు మర్చిపోరని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు అందజేసి పేదలకు దేవుడు అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, బత్తుల అంజి, పర్వతనేని అమర్‌నాద్, కరుటూరి కృష్ణ, మంగపతి, శనగపాటి అంజి తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారె

ములకలపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:

మండల కేంద్రం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో వైద్యశాలలోని రికార్డులను పరిశీలించి సిబ్బందిపనితీరు ఆరా తీశారు. రోగులు మందులు సరిగా ఇవ్వడం లేదని తెలపగా ఆ విషయంపై జారె సిబ్బందిని వివరణ అడుగగా మండల కొరత వాస్తవమన్నారు. వెంటనే జిల్లా వైద్యాధికారితో ఫోన్‌లో మాట్లాడి మందుల కొరతపై తెలిపారు. సిబ్బంది విధులలో అలసత్వం వహిస్తే సహించనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, బత్తుల అంజి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రైతులు నష్టపోయిన పంటలపై అధికారులు సర్వే చేసి నివేదికలు పంపాలి

- రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో రైతులు, ప్రజలు నరకయాతన పడుతున్నారని, వర్షాలతో రైతులు రైతులు నష్టపోయిన పంటలపై అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. మండలంలోని నాగారం, దంతెలబోర ఎస్సీ కాలనీ ప్రాంతాల్లో సోమవారం కొత్వాల వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. పంట నష్టం జరిగిన వరి, మిర్చి ప్రాంతాల్లో కొత్వాల తిరిగి నష్టాన్ని పరిశీలించారు. ఇటీవల తరచూ అకాల భారీ వర్షాలు పడటం వల్ల రైతులు తీవ్ర స్థాయిలో నష్టపోతున్నారని, అధిక వడ్డీలకు అప్పులు తీసుకొచ్చి ప్రకృతి వైపరీత్యాలతో మరింత నష్టపోతున్నారన్నారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖాధికారులు రైతుల పంట నష్టాన్ని సర్వే జరిపి ప్రభుత్వం ద్వారా ఆదుకునేలా చర్యలు చేపట్టాలని కొత్వాల కోరారు. జాలె జానకీరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, చౌగాని పాపారావు, బర్ల వెంకటరమణ, ఏకుపో సత్యం, బాలినేని నాగేశ్వరరావు, జలగం సత్యనారాయణ, జలగం చక్రం, కాటారపు నాగయ్య, వీరయ్య, సిరిపురపు వెంకటేశ్వర్లు, రాంబాబు పాల్గొన్నారు.

# ఎందుకింత వివక్షత

- కక్షసాధింపు చర్యలా... కావాలనే చేస్తున్నారా...
- మున్సిపల్ అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:** సరైన డ్రైనేజీ లేకపోవడంతో వర్షపు నీరంతా రోడ్లపై, ఇళ్లల్లోకి ప్రవహించడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు అధికారులు పూనుకున్నారు... సరే అంతా బాగానే ఉంది కానీ డ్రైనేజీ నిర్మాణానికి అడ్డుగా వచ్చే కట్టడాలు, ప్రహరీ గోడలను తొలగించాల్సి ఉన్నా కానీ మున్సిపల్ కొంత మందివి మాత్రమే తొలగించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రైటర్‌బస్తీ గొల్లగూడెంలో దశాబ్దాలుగా నివాసముంటున్న ఇళ్ల ప్రహరీలను నోటీసులు ఇవ్వకుండానేఅకారణంగా మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. దీంతో స్థానికులు లబోదిబోమంటున్నారు. అయితే ఇందులో కొందరివి మాత్రమే తొలగించడం, రాజకీయ పలుకుబడి ఉన్న వారివి వదిలేయడం, స్థానిక నేతకు అనుకూలంగా ఉన్న వారికి సంబంధించిన వాటిని కూల్చకుండానే వదిలేయడంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూల్చివేతలు జరిగిన ప్రాంతంలో డ్రైనేజీలు మూసుకుపోయాయి. ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నీరు పోయే మార్గం లేక వర్షపు నీరు ఇళ్లలోకి చేరాయి. దీంతో స్థానికులు అవస్థలు పడనడరు. అధికారులు స్పందించి డ్రైనేజీలకు మరమ్మతులు చేపట్టి నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### - మున్సిపల్ అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం

రైటర్‌బస్తీ గొల్లగూడెంలో దశాబ్ద కాలంగా సమస్యను పరిష్కరించేందుకు నడుం బిగించిన మున్సిపల్ అధికారులు అందుకు భిన్నంగా ప్రవర్తించడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వార్డుకు చెందిన లీడర్ అండదండలు ఉన్న వారి ప్రహరీలు కానీ, ఇతర వాటిని కూల్చకుండా వదిలేసి, సామాన్య ప్రజల గోడలను, బాత్‌రూమ్‌లను కూల్చివేశారు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమకు న్యాయం చేయాలంటూ వేడుకుంటున్నారు. అధికారులు అందరివి కూల్చివేయకుండానే తమకు చెందిన గోడలు, బాత్‌రూమ్‌లను కూల్చి వేయడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు.

### - ఈ పాపం ఎవరిది...

అధికారులు చేసిన తప్పిదాల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైటర్‌బస్తీ గొల్లగూడెం వాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ నిర్మాణం కోసం గోడలు, బాత్‌రూమ్‌లు తొలగించడంతో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఓ ఇంటికి చెందిన ప్రహరీగోడతో పాటు బాత్‌రూమ్‌ను కూడా కూల్చివేశారు. దీంతో వర్షపునీరంతా ఆ ఇంట్లోకి చేరి ప్రవహించడంతో ఆ ఇంటి వారంతా ఇబ్బందులు పడ్డారు. దీనికితోడు ఆ ఇంట్లో వారి కూతురు పురుడుకు రావడంతో ఆమె బాత్‌రూంకు వెళ్లేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. డెలివరీ అయిన మహిళ బాత్‌రూంకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతోందని, ఈ పాపం ఎవరిదంటూ అందరూ ప్రశ్నిస్తున్నారు.



### - మాకు న్యాయం చేయండి : బాధితుడు


మాది నిరుపేద కుటుంబం. డ్రైనేజీ కోసమని మా టాయిలెట్లు కూల గొట్టారు. మేం ఇబ్బంది పడుతున్నాం. మా కూతురు పురుడుకు మా ఇంటికి వచ్చింది. బాత్‌రూం లేక ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు మరీ దారుణంగా వ్యవహరించారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

**పినపాక, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను మండల పరిధిలోని ఈ బయ్యారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ బయ్యారం ఎక్స్ రోడ్‌లో ఉన్న ప్రధాన కూడలిలో ఉన్న వైఎస్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం, అభిమానులు, కార్యకర్తలతో కలిసి వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఉన్న ప్రధాన కూడలిలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నిశాంత్, గట్ల శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలని వినతి



**రుద్రంపూర్, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:** దన్బాద్, మాయాబజార్, రుద్రంపూర్ తండా సమస్యలకు కాంగ్రెస్ నాయకురాలు భూక్యా శ్రీదేవి నాయక్ వినతి పత్రాన్ని అందించారు. మా పంచాయతీలో ఎన్నో సమస్యలకు నిలయంగా మారిందని, ఎన్ని సార్లు పంచాయతీ కార్యదర్శులకు, ఉన్నతాధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదని, దీంతో విషజ్వరాలు సోకి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్కూల్ జోన్ ఉన్నందున స్కూల్‌కి వచ్చే చిన్న పిల్లలపై కుక్కలు, కోతులు దాడికి పాల్పడుతున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిన నాయకుడు వైఎస్ఆర్

- కొత్వాల శ్రీనివాసరావు



**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజల గుండెల్లో శాశ్వతంగా చెరగని ముద్ర వేసిన నిజమైన ప్రజా నాయకుడు వైఎస్ఆర్ అని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట గల వైఎస్ఆర్ విగ్రహానికి కొత్వాలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... వైఎస్ఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పేరుతో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సౌకర్యం, 108 వాహనం ద్వారా వైద్య సేవలు, పేద విద్యార్థులకు ఫీజు, రియంబర్స్‌మెంట్, ముస్లిం విద్యార్థులకు 4 శాతం రిజర్వేషన్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, జలయజ్ఞం లాంటి పథకాలు వైఎస్ఆర్ ప్రజాపాలనకు నిదర్శనాలని కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాలె జానకీరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, యర్రంశెట్టి మధు, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, బొందిల శేషగిరి, సాంబయ్యలు పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు అల్పాహారం అందజేత



**మధిర సెప్టెంబర్ 02, ప్రభాతవార్త :**
తుఫాను ప్రభావంతో వరద ముంపుకు గురైె తాత్కాలిక పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు మున్సిపల్ ఛైర్ పర్సన్ మొండితోక లత జయాకర్ ఆధ్వర్యంలో సోమవారం అల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అహమద్ సఫీఉల్లా , ఆర్డియమ్ఎ షాహీద్ మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టిన కౌన్సిలర్లు

**మధిరరూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**



ఎడతెరపి లేని వర్షాలతో కురిసిన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా మధిర మునిసిపాలిటీ పరిధిలోని 9,10వార్డుల కౌన్సిలర్లు మల్లాది వాసు, సవిత దంపతులు సోమవారం పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు. ఆయా వార్డుల్లోని ఇళ్ల పరిసరాల్లో డిజ్ ఇన్ఫెక్టింగ్ ప్రక్రియ, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. దీంతో ఆయా వార్డుల ప్రజలు మల్లాది వాసు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దివ్యాంగులకు బస్‌పాస్ మేళ

**మధిరరూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**



మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రంథాలయం వద్ద మంగళవారం దివ్యాంగులకు బస్సు పాస్ మేళ నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ డి.శంకర్‌రావు తెలిపారు. 50శాతం రాయితీతో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లో తెలంగాణ రాష్ట్రమంతా ప్రయాణం చేయవచ్చునని తెలిపారు. ఇతర వివరాలకు 9908166892లో సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**చంద్రుగొండ, సెప్టెంబర్ 2 – ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చంద్రుగొండలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సారేపల్లి శేఖర్ ఆధ్వర్యంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చంద్రుగొండలో ఉన్న వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దారా గోవిందరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భోజ్యా నాయక్, ఉప్పతల ఏడుకొండలు, కేశవ, నరసింహారావు, అంతటి రామకృష్ణ, గాదె శివప్రసాద్, తుమ్మలపల్లి సురేష్, మనోహర్, కడియాల పుల్లయ్య, ప్రసాద్, బుర్ర సురేష్, ఫజల్ బక్తి, రామారావు, మహేష్, అన్వర్‌లు పాల్గొన్నారు.

## చిలుకూరు గ్రామాన్ని సందర్శించిన ఎస్ఐ, కాంగ్రెస్ నాయకులు



**మధిరరూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**
ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలతో జలదిగ్బంధంలో ఉన్న మండల పరిధిలోని చిలుకూరు గ్రామాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు సోమవారం రూరల్ ఎస్ఐ లక్ష్మీభార్గవి, కాంగ్రెస్ నాయకులు సందర్శించి పరిశీలించారు. చిలుకూరు గ్రామంలో 1500ఎకరాల్లో నీటమునిగిన పంటపొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, నాయకులు దారా బాలరాజు, పాటిబండ్ల చిట్టిబాబు, నిడమానూరి వంశీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు



**మధిరరూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**
ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలతో జలదిగ్బంధంలో ఉన్న పలు ముంపు ప్రాంతాలను సోమవారం బీఆర్ఎస్ నాయకులు సందర్శించి పరిశీలించారు. మధిరలోని రాయపట్నం బ్రిడ్జి వద్ద వైరా నది ఉధృతిని అలాగే అంబారుపేట వద్ద వరద ఉధృతిని అలాగే దెబ్బతిన్న రోడ్లు, పంటపొలాలను పరిశీలించారు. వరదల వల్ల ఆస్తి నష్టం జరిగిన బాధితులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు మొండితోక జయాకర్, రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, కొఠారి రాఘవరావు, బాణాల శంకరాచారి, గద్దల స్వామి, అబ్బూరి రామన్, నాగబాబు, అబ్దుల్‌కుురేషి పాల్గొన్నారు.

## ఘనంగా హీరో పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు

**జూలూరుపాడు, సెప్టెంబర్ 2 – ప్రభాతవార్త:**
ప్రముఖ సినీ హీరో, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు రక్తదానం చేశారు. జేపీఆర్ ఫౌండేషన్, పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో స్తానిక ప్రభుత్వ ఆస్పత్రిలో జనసేన అధినేత జన్మదినాన్ని జరుపుకున్నారు.

ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షుడు శిరంశెట్టి వినోద్ మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా పవన్‌కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నామని, ప్రతీ ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం జన సైనికులు కృషి చేయడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడంలో ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ తేజస్విని, జీజీఎస్, డాక్టర్ సౌమ్య, సీహెచ్‌వో రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, జేపీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఇడుపుల రాజు, శిరంశెట్టి నరేష్, గౌతం, రాజు, విజయ్, అబిలాష్, గాంధీ, సాయి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పల్లెల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి

### సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద రావు





**బోనకల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
రెండు రోజులుగా పెను తుఫానుతో మండలంలోని పలు గ్రామాలు అతలాకుతలమై పారిశుధ్య లోపంతో తాండవిస్తున్నాయని సిపిఐ మండల కార్యదర్శి ఆనందరావు అన్నారు. మండలంలోని ముష్టికుంట్ల, బోనకల్, గోవిందాపురం (ఎల్) గ్రామాల్లో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు ఆకెన పవన్, జక్కుల రామారావులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ గ్రామాల్లో నాళాలు, సైడ్‌డ్రైన్లు ఆక్రమించడంతోనే వరద నీళ్లు ఇండ్లను ముంచెత్తున్నాయన్నారు. తక్షణమే గ్రామాల్లో బావులు, నీటిపంపుల్లో క్లోరినేషన్ చేయాలని, దోమల ఉధృతి పెరగకుండా ఫాగింగ్ చేయించాలని సంబంధిత మండలాధికారులను కోరారు. ప్రహరీ నిర్మాణాలు చేపట్టేపుడు ఖచ్చితంగా గ్రామ పంచాయతీ అనుమతులు ఉండేలా మండల ప్రజాపరిషత్ చర్యలు అధికారులు తీసుకోవాలని కోరారు. గోవిందాపురం(ఎల్)లో షేక్ సైదాబీ, షేక్ గోర్నీ, షేక్ ఖైర సాహెబ్, సాదాం లలితమ్మ, బోనకల్‌లో ప్రసాద్ ఇండ్లు వర్షాలకు కూలిపోయాయని, ముష్టికుంట్లలో బిసి కాలనీలో వాటర్ ట్యాంక్ వీధిలో నాళాలు లేకపోవడంతో పదుల సంఖ్యలో ఇండ్లు మునిగి గోడలు దెబ్బ తిన్నాయన్నారు. మండలంలో వర్షాలకు మట్టి ఇండ్లు, పునాదులు లేని ఇండ్లు ప్రమాదకరంగా మారాయిన, తక్షణమే ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యలపై మండల ప్రజా పరిషత్ అధికారి వివిఎస్.శాస్త్రితో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముష్టికుంట్ల గ్రామ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు యర్రబోయిన నాగేశ్వరరావు, షేక్ హుస్సెన్, ఎస్‌కె సత్తార్, కొంగర భాస్కర్‌రావు, షేక్ నాగుల్ మీరా, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

## సమరయోధుడు వెంకయ్య మృతిపట్ల పలువురు దిగ్భ్రాంతి

### బాణాపురంలో విషాదఛాయలు, కుటుంబానికి పరామర్శ

**ముదిగొండ సెప్టెంబర్ 02, ప్రభాతవార్త :**
ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కనపర్తి వెంకయ్య (91) మృతి పట్ల పలువురు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా బాణాపురంలోని వారి స్వగృహంలో, కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి. మృతుని ఏకైక కుమారుడు ప్రముఖ కాంట్రాక్టర్ కనపర్తి సీతయ్యను పలువురు పరావర్శించి సంతాపం వ్యక్తం చేశారు. మృత దేహానికి వెంకయ్య సహచరులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు, గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


వాన
వరద

# వరదబాధితులను అన్నివిధాలుగా ఆదుకుంటాం

## - మణుగూరు వరదప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 2 :



వరదబాధితులను అన్నివిధాలుగా ఆదుకుంటామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరులోని వరదప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్, మేదరబస్తీ, మామిడిచెట్లగుంపు మండలంలోని కూనవరం, సమితిసింగారం గ్రామాల్లో పర్యటించి భారీవర్షాల కారణంగా నీటమునిగిన ఇండ్లను దెబ్బతిన్న రహదారులను, కూలిపోయిన ఇండ్లను పరిశీలించారు. ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ జల్లాలని, మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మణుగూరు చరిత్రలో ఎన్నడూలేని విధంగా వరదలు వచ్చాయని, ప్రజలకు తీవ్రనష్టం జరిగిందని, వరదలవలన నష్టపోయిన ప్రజలను ప్రభుత్వం తరఫున అన్నివిధాలుగా ఆదుకుంటామని ఆయన అన్నారు. వరదల వలన ఇండ్లు కోల్పోయినవారికి ఇండ్లు నిర్మించి ఇచ్చేలా కృషిచేస్తానని, వరదలో పడిచనిపోయిన వికలాంగుని కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని, పశువులకు నష్టపరిహారం రాష్ట్రప్రభుత్వం అందజేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘననివాళులు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 2 :

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌నందు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.5లక్షల నగదుచెక్కు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 2 :

మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్‌లో ప్రకృతి వైపరీత్యం నేపథ్యంలో మృతిచెందిన నందికోళ్ల రాము కుటుంబానికి రూ.5లక్షల నగదుచెక్కును జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుల చేతులమీదుగా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో వైద్య శిబిరాలు

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం మండలంలోని పద్మాపురం, చింతలగుంపు గ్రామాలలో కరకగూడెం పిహెచ్‌సి వైద్యాధికారి ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసి సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. పద్మాపురంలో 62 మందిని పరీక్షించగా, 10 మందికి జ్వరం ఉన్నట్లు గుర్తించారు. చింతలగుంపులో 43 పరీక్షించగా 4 జ్వరంతో ఉన్నట్లు గుర్తించారు వారికి రక్త పరీక్షలు నిర్వహించి అందరికి సాధారణ జ్వరమని తెలిపారు. వారికి మందులు ఇవ్వడం జరిగింది. మిగిలిన వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి నిల్వ ఉన్ననీటి తొట్లు, కొబ్బరిచిప్పలు పరిశీలించి, నిల్వ ఉన్న నీటిని పడేయడం జరిగింది. త్రాగు నీటినికూడా పరిశీలించి కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని వారికి సూచించారు, గ్రామస్తులకు ఈ సీజన్‌లో దోమలవల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. వ్యాధుల బారిన పడకుండ ఉండేందుకు పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రతపై వారికి అవగాహన కల్పించారు. జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండ వెంటనే ప్రభుత్వాసుపత్రికి రావాలని వారికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీవో కుమార్, పిహెచ్‌సీ హెచ్ఈవో కృష్ణయ్య, హెచ్‌వి భవాని మరియు వైద్యసిబ్బంది పాల్గొన్నారు...

## పెదవాగు బ్రిడ్జికి తాత్కాలిక మరమత్తులు.

### పనులను పరిశీలించిన ఇరిగేషన్ ఎస్ఈ

కరకగూడెం,ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం చిరుమళ్ల,కరకగూడెం గ్రామాల మధ్య ఉన్న పెదవాగు బ్రిడ్జికి ఇటీవల కురిసిన వర్షాలకు వరదలు వచ్చి ఇరువైపుల రోడ్డు కోతకు గురికాగా సోమవారం అధికారులు.ఎర్రమట్టి,మొరంతో రోడ్డు తెగినచోట నింపారు.పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఇరిగేషన్‌శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్‌రెడ్డి బ్రిడ్జిని పరిశీలించి అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్‌హుస్సేన్,యర్రా సరేష్,టిడిపి నాయకులు,సందా మధు మండల అధికారులు తధితరులు పాల్గొన్నారు..

## నా భూమి నాకు ఇప్పించండి.. గిరిజన మహిళా ఆవేదన

కరకగూడెం,ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం కౌలూరు గ్రామానికి చెందిన పులి వీరన్న,బార్య సావిత్రికి కౌలూరు శివారులో గల ఎకరం భూమిని ఫారెస్ట్ అధికారులు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తమ భూమిని స్వాదీనం చేసుకున్నారని గిరిజన మహిళ ఆవేధనవ్యక్తం చేసింది.తాము ఆ భూమిని గతపదిహేను సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నామని తమకు టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన హక్కు పత్రం కూడాఉందని అయినా కావాలనే ఫారెస్ట్ అధికారులు తమ భూమిని స్వాదీనం చేసుకొని దాంట్లో ట్రెంచ్ గోతులు ఏర్పాటు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ భూమి తమకు జీవనాధారమని ఆ భూమే లేకుంటే తాము ఎలా బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉన్నతాధికారులు సంబదిత పారెస్ట్ అధికారిపై చర్యలు తీసుకొని తమ భూమి తమకు ఇప్పించాని వేడుకంటున్నారు.




## వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే

అశ్వాపురం,సెప్టెంబర్02,ప్రభాతవార్త.



ఇటీవల మండలంలో కురిసిన భారీ వర్షాలకు వరదలు ముంచెత్తడంతో ప్రభావిత ప్రాంతాలను సోమవారం సాయంత్రం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సందర్శించారు. శనివారం రాత్రి కురిసిన ఎడతెరిపిలేని భారీ వర్షానికి మండలంలో అతిపెద్ద సాగునీటివనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువు 8అడుగుల మేర మత్తడి పారింది. వరద తాకిడికి వందల ఎకరాలలో గండ్లు పడి వరిపంట దెబ్బతిన్నది. కనీ వినీ ఎరుగని రీతిలో వరదనీరు ఇండ్లలోకి రావడంతో శనివారం రాత్రి వేలాదిమంది బిక్కుబిక్కుమంటూ గడిపారు. వరదలో ఇరువురు మృతిచెందగా, 150మేకలు, 7పశువులు వరదనీటిలో కొట్టుకుపోయాయి. మండలంలో ఊహించని విధంగా ఆస్తి నష్టం, పంటనష్టం సంభవించడంతో ప్రజలు రైతులు తల్లడిల్లుతున్నారు. ప్రభుత్వం ఏ మేరకు సాయం చేస్తుందోనని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.

## వరదలో మృతిచెందిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందజేసిన కలెక్టర్

అశ్వాపురం,సెప్టెంబర్02,ప్రభాతవార్త.



మండలంలో శనివారం రాత్రి కురిసిన ఎడతెరిపిలేని భారీ వర్షానికి వెంకటాపురం పంచాయతీ పరిధిలోని తోగువాగులో కొట్టుకుపోయిన ఇద్దరు మృతుల కుటుంబాలకు సోమవారం సాయంత్రం మొండికుంటలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా ఒక్కొక్కరికి 5లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అందజేశారు. మృతులు కల్లూరి నీలమయ్య తాటి ఆదెమ్మ తోగువాగు సమీపంలో మేకల సావడిలో నిద్రిస్తుండగా అర్ధరాత్రి ఉప్పెనలా వచ్చిన తోగువాగు ఉధృతికి వారితోపాటు 150మేకలు కొట్టుకుపోయాయి. కంటింజెన్సీ ఫండ్ కింద ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక్కోజిల్లాకు 5కోట్ల రూపాయలు మంజూరుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, తహశీల్దార్ బి స్వర్ణ, ఎంపిడిఒ వరప్రసాద్, ఆర్ఐలు రాజేశ్వరరావు, నాగమణి, ఎంపిఒ ముత్యాలరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య కోమటిరెడ్డి వెంకటరెడ్డి బూరెడ్డి వెంకటరెడ్డి ఒరుగంటి రమేష్ మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మండల ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్న ప్రైవేట్‌బ్యాంకు సంస్థలు

## నిద్రమత్తు వీడని సంబంధిత అధికారులు

## అక్రమ వసూలు చేస్తున్న మహిళ... మీడియాపై చిందులు

## సాక్షాలు చూపడంతో అక్రమ వసూళ్లు ఒప్పుకున్న మహిళ

చంద్రుగొండ, ప్రభాతవార్త:
జిల్లాతో పాటు మండలంలో కొన్ని ప్రైవేట్ బ్యాంకు సంస్థలు మండల ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్నాయి. డాక్యుమెంట్లు, ఇన్సూరెన్స్ వంకతో రూ.2500 పైగా వసూలు చేస్తూ అది చాలదు అని అందులోనే పనిచేస్తున్న కొందరు సిబ్బంది అధికారుల సహకారంతో మరొక రూ.1500 పైగా అక్రమ వసూలు చేస్తూ లక్షలకు పైగా ఘటిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అందులోని భాగంగానే సోమవారం చంద్రుగొండ మండలం పోకలగూడెం పంచాయతీ బాల్యతండా గ్రామంలో అమాయక ప్రజల నుంచి అక్రమ వసూలు చేస్తున్నట్లు సమాచారం మేరకు అక్కడికి వెళ్లిన ప్రభాతవార్త ప్రతినిధికి అక్రమ వసూలు చేసిన మహిళతో అదే గ్రామానికి చెందిన మహిళలు, రైతులతో వాగ్వాదం జరిగింది. వివరాలు సేకరిస్తున్న క్రమంలో మీడియాపై సదరు మహిళ చిందులేసి మేము ఫోటోలు తీస్తాం, వీడియో తీస్తాం తమ తప్పేమి లేదంటూ హల్చల్ చేయడంతో అక్కడున్న వారంతా అవాక్కయ్యారు. అక్కడే ఉన్న మహిళలతో పాటు యువరైతు లక్ష్మణ్ అనే రైతు తమ వద్ద నుంచి అధనంగా రూ.1500 వసూలు చేశారంటూ తెలిపారు. తనతో పాటు ఆ గ్రామంలో కొందరు మహిళలు అందరూ రూ.1500 ఇచ్చిన మాట వాస్తవమే అందరి దగ్గర వసూలు చేసిన మాట వాస్తవమే అంటూ తెలిపారు. కొందరు క్యాష్ రూపంలో ఇస్తే, మరికొందరు డిజిటల్ పే చేసినట్లు ఒప్పుకొస్తున్న వారిపై ఇదే గ్రామినిక చెందిన మరో వ్యక్తికి ఇచ్చారు. నాకు ఎలాంటి డబ్బులు ఇవ్వలేదంటూ బుకాయిస్తూ అక్కడి నుంచి జారుకునేందుకు ప్రయత్నించిన ఆమెను అడ్డుకొని వారి వాహనం తాళం తీసుకొని నిలదీయగా ఆ వ్యక్తి ఫోన్‌కు స్పందించడం లేదంటూ అక్కడ నుంచి జారుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... కొత్తగూడెంలో ఓ ప్రైవేట్ బ్యాంకు నుంచి గ్రామంలోని ఇప్పటికే 70 నుంచి 80 కుటుంబాల వారు ఒక్కొక్కరు రూ.50 వేలు చొప్పున రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. ఐదు నుంచి పది మంది వరకు గ్రూపులుగా ఏర్పాటు చేసి రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. పైన తెలిపిన విధంగా ఒక్కో లోన్ నుంచి డాక్యుమెంట్లు, ఇన్సూరెన్స్‌తో రూ.2500 కటింగ్ పోను మిగిలిన డబ్బులు తమ ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లోని రుణాలు ఇప్పిస్తున్న అదే బ్యాంకులో పనిచేస్తున్న ఓ మహిళ అధనంగా తమకు రూ.1500 ఒక్కొక్కరు చొప్పున ఇవ్వాలని బలవంతంగా వసూలు చేసిందంటూ తెలిపారు. అధనంగా వసూళ్లు చేసిన రూ.1500 తమకు ఇప్పించాలని కోరారు. ఇదే విషయంపై సదరు మహిళ వివరణ కోరగా... అదే బ్యాంకులో ఎలాంటి జీత భత్యాలు లేకుండా పనిచేస్తున్నామని, అందువల్లనే వసూలు చేసిన మాట వాస్తవమే అంటూ బలవంతంగా వసూలు ఏమీ చేయలేదని, ఎవరు ఎంత ఇస్తే అంత తీసుకున్నానని తెలిపారు. అక్రమ వసూళ్లపై సంబంధిత బ్యాంకు మేనేజర్ కృష్ణను వివరణ కోరగా... మండలంలో జరిగిన అక్రమ వసూళ్లపై ఉన్నతస్థాయి అధికారులకు తెలిపామని, వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు.





# అధైర్య పడవద్దు ... మీ ధైర్యమే దివ్యౌషధం

## ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు.. సీజనల్ వ్యాధి గ్రస్తుల పరామర్శ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :
భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వ్యాధిగ్రస్తులను సోమవారం స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు పరామర్శించారు. అధైర్య పడవద్దు ... నేనున్నా అండగా ఉంటా ... మీ ధైర్యమే దివ్యౌషధం అని ధైర్యం చెప్పారు. 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు. వైద్యులు ఎవ్వరూ కూడా సెలవులు తీసుకోకుండా అందుబాటులో ఉంటూ హస్పిటల్‌కు వచ్చి ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలని సూచించారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న ఏరియా ఆసుపత్రిలో అనేక రకాల అనారోగ్య సమస్యలపై ప్రజలు వస్తుంటారని, వారికి వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేయవద్దని హస్పిటల్ సూపరింటెండెంట్ డా.ముదిగొండ రామకృష్ణను ఆదేశించారు.



ఎమ్మెల్యే వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, బోగాల శ్రీనివాస్‌రెడ్డి, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, భీమవరపు వెంకట్‌రెడ్డి, పుల్లగిరి నాగేంద్ర, రసమళ్ల రాము, గాడి విజయ్, ఆకుల వెంకట్, మాచినేని భాను ఉన్నారు.

# రంజిత్‌నాయక్ ఔదార్యం

## ప్రధాన రోడ్డులో బుంగలు పూడ్చిన వైనం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :
చేతన మీ సేవా నిర్వహకుడు భూక్యా రంజిత్‌నాయక్ సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ తరుణంలో సోమవారం భద్రాచలం పట్టణంలోని ప్రధాన సెంటర్ అయిన అంబేద్కర్ సెంటర్ వద్ద గల ఆర్ అండ్ బీ రోడ్డులో బుంగలు పడి మరమ్మత్తులకు గురయ్యాయి. అదేవిధంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బుంగలు పెద్దగవ్వగా వాహనచోదకులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇది గమనించిన రంజిత్‌నాయక్ మానవత్వంతో ముందుకు వచ్చాడు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు భూక్యా మాన్‌సింగ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు బానోత్ బాసు, ధరావత్ భాస్కర్,గౌడబనేని చందుల సహాయంతో మట్టితో నింపిన బస్తాలను రిక్షాతో తీసుకువచ్చి ఆ గుంతలను మట్టితో పూడ్చారు. ఇది తాత్కాలికమే అయినప్పటికి సంబందిత అధికారులకు కనువిప్పు కలిగే విధంగా ఉపశమనం కల్పించాడు. ఇప్పటికైనా సదరు శాఖ అధికారులు స్పందించి శాశ్వత మరమ్మత్తు పనులను పట్టాలని కోరారు. ఈ సందర్భంగా భూక్యా రంజిత్‌నాయక్‌ను, సహచరులను పట్టణ ప్రముఖులు, వాహనచోదులు ప్రశంసించారు.

# డ్వాక్రా మహిళలకు కూడా రుణాలు మాఫీ చేయాలి

## ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు డీ.సీతామహాలక్ష్మి డిమాండ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫీ మాదిరిగానే డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలు కూడా మాఫీ చేయాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు డీ.సీతామహాలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామంలో వద్ద ఉన్న యలమంచి సీతారామయ్య భవన్‌లో ఐద్వా మండల మహాసభ కాశీనగరం మాజీ సర్పంచ్ పూనెం కనకదుర్గ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిధిగా సీతామహాలక్ష్మి హాజరై మాట్లాడుతూ .. ఇంటి స్థలాలు లేని పేదలకు, ఇంటి స్థలాలను కేటాయించి ప్రభుత్వమే ఇండ్లు కట్టించి ఇవ్వాలని, అర్హులైన వారికి పెన్షన్‌లు మంజూరు చేయాలని, ఈ నెల 12వ తేదీన జరిగే ఐద్వా జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని, ఈ మహాసభలకు కేంద్ర, రాష్ట్ర నాయకురాళ్ళు హాజరవ్వనున్నారని ఆమె తెలిపారు. మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి గౌతమి, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు, మాజీ సర్పంచ్ మిడియం జయమ్మ, మడివి విజయలక్ష్మి, శ్వేత, అలివేలు, మడకం లక్ష్మి, కొమురం భద్రమ్మ, నాగమణి, సోయం సావిత్రి, కమల, సుభద్ర, జ్యోతి, పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# గణేష్ మంటపాల నిర్వాహకులకు సూచనలు చేసిన రంగాకిరణ్

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:



నియోజకవర్గ వ్యాప్తంగా గణేష్ మంటపాలు నిర్వహించే వారికి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ సోమవారం పలు సూచనలు చేశారు. ఈ నెల 7వ తేదీ శనివారం చవితి వేడుకలు ప్రారంభం అవుతాయని, 17వ తేదీన నిమజ్జనం ముగుస్తాయని, అనంత పద్మనాభ తిధిన నిమజ్జనం చేస్తారన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే మంటపాల నిర్వాహకులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తుందని, గణేష్ ఉత్సవాలకు శాంతియుతంగా నిర్వహించుకోవాలని, డీజేఈలకు పర్మీషన్ లేదని, దొంగతనాలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని, మంటపాల వదనద మద్యం సేవించరాదని, జూదం ఆడకూడదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని అన్నారు. మంటపాల వద్ద కనీసం ముగ్గురు వలంటీర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలని, మంటపాలను గాలి, వానకు కూలిపోకుండా పకడ్బందీగా నిర్మించాలని, రద్దీగా ఉండే మంటపాల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. రాత్రి10 గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య లౌడ్ స్పీకర్లు ఉపయోగించకూడదని, మంటపాల వద్ద ఎలాంటి అసభ్యకరమైన పాటలు, ప్రకటనలు చేయకుండా భక్తి పాటలు మాత్రమే ప్లే చేయాలని, ఏదైనా సమాచారం కోసం డయల్ 100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని అన్నారు.

# రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడమే సహకార సంఘం ముఖ్య ఉద్దేశం



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:
రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడమే సహకార సంఘం ముఖ్య ఉద్దేశం అని సొసైటీ ఛైర్మన్ మండె వీరహన్మంతరావు అన్నారు. స్థానిక హౌసింగ్‌బోర్డులో కొత్తగూడెం ప్రాథమిక సహకార సంఘంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... సొసైటీలో రుణాలు పొందిన రైతులకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా ఇటీవల మృతి చెందిన లక్ష్మీదేవిపల్లి మండలం పునుకుడు చెలక గ్రామానికి చెందిన రైతు పాయం చిన్న వెంకయ్యకు మంజూరైన రూ.50 వేలు చెక్కును ఆయన నామిని అయిన భార్య బాయమ్మకు అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కంటెం సత్యనారాయణ, రైతు గుగులోత్ కృష్ణ పాల్గొన్నారు.

# మండల కేంద్రానికి చేరిన నీటి తెప్పలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
వర్షాలు, వరదల కారణంగా ప్రమాదాల్లో ఉన్న వారిని రక్షించేందుకు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు దుమ్ముగూడెం మండల కేంద్రానికి తెప్పలు సోమవారం వచ్చాయి. జిల్లా అధికారుల ఆద్వర్యంలో 9 తెప్పలను మండల రెవెన్యూ కార్యాలయానికి తరలించారు. వరదలు, వర్షాలు కారణంగా ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ఈ తెప్పలు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరైలు కల్లూరి వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మంలోనే సీఎం బస



ఖమ్మం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఖమ్మం పర్యటనలో భాగంగా సోమవారం రాత్రి ఖమ్మంలో బస చేశారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మున్నేరు, ఆకేరు, ఇతర వాగులు వంకలు తీవ్ర స్థాయిలో వరద ఉధృతితో జన జీవనానికి తీవ్ర ఆటంకం కల్పించాయి. ప్రధానంగా ఖమ్మంనగరంలో ఆపార నష్టాన్ని కల్పించాయి. హైద్రాబాద్ నుంచి రోడ్డుమార్గాన ఖమ్మం చేరుకున్న రేవంత్‌రెడ్డి ముంపు ప్రాంతాల్లో పర్యటించి వరద బాధితులను ఓదార్చారు. అనంతరం రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి బస చేశారు. నేడు ఖమ్మంజిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం మహబూబాబాద్, ములుగు ప్రాంతాల్లో పర్యటించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు.

## మున్నేరు బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ, వద్దిరాజు

ఖమ్మంబ్యూరో, ప్రభాతవార్త: మున్నేరు బాధితుల కన్నీరు తుడిచేందు మాజీ మంత్రి అజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించారు. ఢిల్లీ నుంచి సోమవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో దిగి నేరుగా హుటాహుటిన ఖమ్మం చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నేరు వరద ముంచెత్తడంతో ప్రజలు తీవ్ర కష్టాలు పడుతున్నారని తెలుసుకుని వారి కన్నీరు తుడిచేందుకు సోమవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో దిగి హుటాహుటిన నేరుగా ఖమ్మం చేరుకున్నారు. తొలుత వెంకటేశ్వర నగర్ వెళ్లి సీనియర్ నాయకులు తోట రామారావు,



స్థానిక కార్పొరేటర్ తోట గోవిందమ్మ తదితర ప్రముఖులతో కలిసి వరద బాధితులను పరామర్శించారు. వరద కారణంగా ఇళ్లలో సర్వసం కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న ఎస్‌కె రఫీ ఆ బజారులో ఉన్న కుటుంబాలను ఓదార్చారు. ఆ తర్వాత కాల్వొడ్డు బొక్కలగడ్డలో ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి అజయ్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్జేసి కృష్ణ, పగడాల నాగరాజు, తోట వీరభద్రం, మాటేటి నాగేశ్వరరావులతో కలిసి వరద బారిన పడిన వారిని పరామర్శించారు. తాము అండగా ఉంటా మని భరోసానిచ్చారు. వారంతా ప్రకాష్‌నగర్ చేరుకుని ముంపు ప్రాంతాలు, మున్నేరు పరిసరాలను పరిశీలించారు. వరదలో చిక్కుకుని ఇండ్లలో బిక్కుబిక్కుమంటూ ఉన్న పలువురిని కాపాడి పునరావాస కేంద్రానికి చేర్చిన స్థానికుడు ఎరబడి నర్సింహరావును ఎంపీ రవిచంద్ర శాలువాతో సత్కరించి అభినందించారు.

### ఎంపీ వద్దిరాజు పరామర్శ

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: ఇక్రిశాట్ యువ శాస్త్రవేత్త అశ్విని, ఆమె తండ్రి మోతీలాల్ వరదల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోవడం పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారి స్వగ్రామం ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గంగారం తండాలోని ఇంటికి పంపి రవిచంద్ర సోమవారం సాయంత్రం వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న అశ్విని వరదల్లో కొట్టుకుపోయి మృత్యువాత పడటం తీవ్ర బాధాకరమన్నారు. ఎంపీ రవిచంద్ర అశ్విని అన్న అశోక్‌ను ఓదార్చారు. తల్లి నేజీని పరామర్శించారు. తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఇక్రిశాట్ అధికారులతో మాట్లాడి అశ్విని కుటుంబానికి మరింత చేయూత అందిస్తానని ఎంపీ వద్దిరాజు హామీఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట బీఆర్ఎస్ నాయకుడు రమేష్ తదితరులు ఉన్నారు.

# ఆ పీహెచ్‌సీలో ఏం జరుగుతోంది ..?

**-వైద్యశాఖ ఉద్యోగుల మధ్య సమన్వయ లోపం**

**-రోడ్డెక్కిన ఆశా కార్యకర్తలు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : వైద్యశాఖలో జరుగుతున్న విభేధాలపై జిల్లా వైద్యశాఖ అధికారుల విచారణలో ఆశాలకు న్యాయం జరిగేనా ..? ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అసలు ఏమి జరుగుతుందని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మారుమూల పల్లె గ్రామాలలోని ప్రజలకు వైదన సేవలు విస్తరింపజేసి ప్రభుత్వ వైద్యం అందించాల్సిన అధికారుల మధ్య సమన్వయ లోపంతో పనిచేసే ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల శ్రమను విభేదాలతో చూస్తున్న వైద్యశాఖ అధికారుల తీరు మండలంలోని మొరంపల్లిబంజర్ గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. దీనిపై ప్రభాతవార్త అందిస్తున్న కథనం సీజనల్ వ్యాధులతో ప్రజలు విలవిలలాడుతుంటే మరో వైపు అధికారులు, సిబ్బంది నడుమ విభేదాలతో రచ్చ రచ్చ నడుస్తుంది. మొరంపల్లి బంజర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జరుగుతున్న రచ్చతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 24 గంటలు వైద్య సేవలను అందించాల్సిన ఇద్దరు




వైద్యాధికారులలో ఒకరు డీఎంఎల్‌వో కార్యాలయానికే పరిమితమయ్యారు. ఆమెకు జిల్లాలో మలేరియా నిర్మూలన కార్యక్రమం పర్యవేక్షణ బాధ్యత అప్పగించడంతో ఆమె పీహెచ్‌సీ వైపు చూడడం లేదు. ఉన్న ఒక్క వైద్యాధికారి కూడా స్థానికంగా ఉండకుండా రాకపోకలు సాగిస్తుండడంతో పర్యవేక్షణ కొరవడు తోంది. వైద్యాధికారి స్థానికంగా ఉండకపో వడంతో పర్యవేక్షణ సిబ్బంది, ఎంఎల్‌డ హెచ్‌పీలు, ఏఎన్ఎంలలో అనేకమంది తమ విధులకు ఆలస్యంగా వస్తున్న దుస్థితి నెలకొంది. మొత్తం 13 సబ్ సెంటర్లలో 11 మంది ఏఎన్ఎంలు, 13 మంది సెకండ్ ఏఎన్ఎంలు, 49 మంది ఆశా కార్యకర్తల సేవలతో మంచి పేరు తెచ్చుకోవాల్సిన పీహెచ్‌సీలో సమన్వయ లోపం, విబేధాలతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పర్యవేక్షణ సిబ్బంది కొందరు చేసే పెత్తనం కూడా సిబ్బందిలో వ్యతిరేకతకు దారితీసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే పీహెచ్‌సీ పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు తమపై వైద్యాధికారి, హెచ్ఐవోల వేధింపులు ఆపాలని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గత గురువారం దర్నా చేశారు. అంతర్గతంగా నలుగుతున్న ఘర్షణల పరిస్థితులను వెలుగులోకి తెచ్చింది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మొరంపల్లిబంజర్, పీహెచ్‌సీలో జరుగుతున్న పరిణామాలపై పూర్తిస్థాయిలో విచారణ చేసి, బాధ్యులపై చర్యలుతీసుకోవాలనిప్రజలు కోరుతున్నారు.

**-బాధ్యులపై చర్యలు తీసుకుంటాం..**

**-జిల్లా మలేరియా వైద్యాధికారి స్పందన**

పీహెచ్‌సీలో జరుగుతున్న విషయాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని జిల్లా మలేరియా అధికారిణి డా.స్పందన అన్నారు. వైద్యశాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు కూడా స్వేచ్ఛగా పని చేస్తున్నారని, పని విషయంలో కొంతమంది ఒత్తిడి చేసిప్పటికి ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు. శుక్రవారం జరిగిన సంఘటనపై డీఎంహెచ్‌పీ విచారణ చేపట్టి మందలించడం జరిగిందన్నారు. ఎక్కడ ఎలాంటి సమన్వయ లోపం లేకుండా అంకితభావంతో పనిచేసే విధంగా చర్యలు ఉంటాయన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## పేటలో పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలు

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:



ఏపి ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను అశ్వారావుపేటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ ఇంచార్జి దేగల రామచంద్రరావు, నియోజకవర్గ నాయకులు ముయ్యబోయిన ఉమాదేవిల ఆధ్వర్యంలో మండలంలోని పెద్దమిద్దె గొత్తికోయలు 25 మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ క్రమంలో చిన్నారుల ఆధ్వర్యంలో గ్రామంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని అమ్మసేవా సదనంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇస్లావత్ వినోద్, మల్లం రామకృష్ణ, గుమ్మల్ల పోసి, దామెర బాబి, క్రాంతి కుమార్, కొల్లు రమేష్, సాయి, తాడేపల్లి రవి, వంశి, నాగేశ్వరావు, బాలు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌కు ఘన నివాళి

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



దివంగత మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘన నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్‌హయాంలో తెలుగు ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకున్నారు. మహానేత వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస నాయకులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా సమగ్ర స్వరూపం గ్రంధం ఆవిష్కరణ

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి రూపొందించిన జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథం నేడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల చరిత్ర, సాంస్కృతి, కళలు, భాష, సాహిత్యం మొదలైన అంశాలపై ఈ గ్రంధాన్ని రూపొందించారు. కాగా మంగళవారం అనగా సెప్టెంబర్ 3వ తేదీన కొత్తగూడెంలోని ఆనందఖనిలో జరుగుతున్న టీచర్‌ట్రైనింగ్ సెంటర్‌లో జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్ ఆవిష్కరిస్తారని పరిషత్తు ప్రధాన కార్యదర్శి జె చెన్నయ్య, జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథం కన్వీనర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## అంబటి బ్రదర్స్ 300 మందికి భోజనాలు పంపిణీ

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన అంబటి సుబ్బారావు అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మున్నేరు పరివాక ప్రాంతంలోని 300 మంది వరద బాధితులకు భోజనాలు ఏర్పాటు చేయటం జరిగింది. దీంతో పాటు మంచినీటి సరఫరా కూడా చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబటి ఉపేందర్, అంబటి నాగేశ్వరరావు, అంబటి ఈశ్వర్, చప్పిడి ప్రభాకర్, అబ్బురి సుధీర్, సలవాది రాజేష్, కందుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవడంలో ముగ్గురు మంత్రులు విఫలం



ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:
ఖమ్మం వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పుట్టెడు దు:ఖంతో ఉన్న ప్రజల్ని ఆదుకునేందుకు సహాయక చర్యలు మరింత ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డిమాండ్‌చేశారు. తక్షణ సహాయక చర్యలు చేపట్టడంలో జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఘోరంగా విఫలమయ్యారని వరద బాధితులు ఆక్రోశంతో ఉన్నారన్నారు. ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తదితర ప్రముఖులతో కలిసి మున్నేరు వరద ముంపునకు గురైన ప్రాంతాలను పరిశీలించిన అనంతరం సోమవారం మధ్యాహ్నం ఖమ్మం తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. ఇటువంటి విపత్తులు చోటు చేసుకున్నప్పుడు తమ బీఆర్ఎస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టి ప్రజల్ని కాపాడే వాళ్లమన్నారు. హెలికాప్టర్స్‌ను వెంటనే రంగంలోకి దింపే వాళ్లమని ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకునే వాళ్లమని ఎంపీ రవిచంద్ర వివరించారు. ముంపు ప్రాంతాల్లో తిరిగినప్పుడు బాధితుల కష్టాలు, వారికి జరిగిన నష్టాన్ని చూసి కన్నీళ్లు పెట్టుకున్నామన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో మున్నేరు ఉగ్రరూపం దాల్చిందని గతేడాది వరద వచ్చినప్పుడు సహాయక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తాను పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎంపీ నామ తదితర పెద్దలతో పాటు కలిసి వరద శాశ్వత నివారణ కరకట్ట నిర్మాణానికి రూ.690కోట్లు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో ఇండ్లు బురదతో నిండి ఉన్నాయని, పాములు తిరుగుతున్నాయని సర్వసం కోల్పోయి రోడ్డున పడ్డారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. వరద కారణంగా ప్రాణాలు కొల్పోయిన తొమ్మిది మందికి ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు రూ.25లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని మంత్రి రేవంత్‌రెడ్డిని ఎంపీ వద్దిరాజ్ డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రాకేష్‌రెడ్డి, ఆర్జేసి కృష్ణ, పగడాల నాగరాజు, బమ్మెర రాంమూర్తి, వీరభద్రం, తోట రామారావు, గుండపల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అధైర్యపడొద్దు..

**నష్ట నివారణ చర్యలు ప్రారంభించాం**
**- రోడ్లు, విద్యుత్ పునరుద్ధరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి**
**- పంట నష్టంపై సత్వరమే సర్వే చేపట్టి రైతులను ఆదుకుంటాం**
**- జరిగిన నష్టంపై అధికారులు నివేదికలు సిద్ధం చేసి అందించాలి**
**- గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



పాల్వంచ, సెప్టెంబర్ 2 – ప్రభాతవార్త:
భారీ వర్షాలకు ముంపునకు గురైన ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రజలు అధైర్యపడొద్దని, యుద్ధ ప్రాతిపదికన నష్ట నివారణ చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలో వర్షాలు, వరదలకు ముంపునకు గురైన ఉల్వనూరు, మందెరికలపాడు, మల్లారం, కిన్నెరసాని, రాళ్లవాగు, యానంబైలు ప్రాంతాలను సోమవారం ఆయన సందర్శించారు. మండల తహసీల్దార్, ఎంపీడీవో, నీటిపారుదల, వ్యవసాయ, అటవీశాఖ, విద్యుత్, రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. మందెరికలపాడు వంతెనకు గండి ఏర్పడటంతో సుమారు ఏడు ఊళ్లకు రాకపోకలు స్తంభించడంతో స్పందించిన ఆయన అధికారులను ఆదేశించడంతో యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించారు. వరద ఉధృతితో నీరుచేరి ఇబ్బందులు పడుతున్న కటుంబాలను పరామర్శించి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాలను సందర్శించిన సందర్భంలో దెబ్బతిన్న రోడ్లను, విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్దరించాలని అధికారులను ఆదేశించారు. వరద తాకిడీకి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ముందస్తు సమాచారం అందించినప్పటికీ గ్రామాల సందర్శనకు గైర్హాజరైన వ్యవసాయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లు, విద్యుత్ పనురుద్ధరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, పంటల నష్టంపై వ్యవసాయ అధికారులు తక్షణమే సర్వే చేపట్టి నివేదికను ప్రభుత్వానికి అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. పాల్వంచ రూరల్‌లో జరిగిన ముంపు పరిస్థితులను గుణపాఠంగా తీసుకొని భవిష్యత్తులో ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముంపు సమస్యకు శ్వాత పరిష్కారం చూపించారు. ఆయన వెంట సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, పూర్ణచందర్‌రావు, సాయిబాబు, బండి నాగేశ్వరరావు, రాహుల్, నాగరాజు, మన్నెం వెంకన్న, ఆదినారాయణ, అన్నారపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి గాయం

ఖమ్మంబ్యూరో, ప్రభాతవార్త:
రాష్ట్ర రెవిన్యూ,సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వరద బాధితులను పరామర్శించేందుకు మోటర్ సైకిల్‌పై వెళుతూ కిందపడటంతో ఆయనకు గాయాలయ్యాయి.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం అస్తవస్తంగా మారింది. వారి పరిస్థితులను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు ద్విచక్ర వాహనంపై ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి పంచాయితిలోని టిఎన్‌జీవోస్ కాలనీలో పర్యటిస్తుండగా ద్విచక్రవాహనం అదుపు తప్పి క్రిందపడిపోయింది. దీంతో ఆయన కాలుకు రాడ్డు తగలడంతో గాయమైంది. భద్రతా సిబ్బంది వెంటనే తేరుకొని వాహనాన్ని పక్కకు తీసి వెంటనే ప్రథమ చికిత్స నిమిత్తం మంత్రిని తన క్యాంపు కార్యాలయానికి తరలించారు. ఆయన కాలుకు



గాయం అయినప్పటికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన ఉండటంతో పర్యటన ముగిసే వరకు సీఎంతో కలిసి ఉన్నారు. బాధితులను కలుసుకొని వారితో ముచ్చటించి వారిని ఓదార్చారు.మంత్రి పొంగులేటికి గాయమైందన్నా సమాచారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కసారిగా కార్యకర్తలు ఆందోళనకు గురయ్యారు.ఆయనకు గాయం అయినప్పటికి యధావిధిగా వరద బాధితులను పరమార్శకు సీఎంతో కలిసి వెళ్లారు.



## గణపతి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

**-భద్రాచలం సీఐ సంజీవరావు**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :
గణేష్ ఉత్సవాల్లో భాగంగా మండపాల ఏర్పాటుకు అన్ని శాఖల అనుమతి తప్పనిసరిగా ఉండాలని భద్రాచలం పట్టణ సీఐ సంజీవరావు సోమవారం ఒక ప్రకటన ద్వారా గణపతి మండపాల నిర్వహకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ సంజీవరావు మాట్లాడుతూ .. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా వాటర్ డ్రమ్ములలో నీరు, ఇసుక, ఫైర్ ఎక్సటింగిషర్ మండపాల వద్ద ఏర్పాటు చేసుకోవాలని, మండపాలు ఏర్పాటు చేసే ప్రదేశంలో గల ఇంటి యజమాని అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, అదేవిధంగా రోడ్లపై మండపాలు పెట్టేవారు గ్రామపంచాయతీ వారు అనుమతి తీసుకోవాలని సూచించారు. గణేష్ ఉత్సవం కమిటీ మండపాల వద్ద ఊరేగింపులో ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా జాగ్రత్తలు పాటించాలని, మహిళల పట్ల మర్యాదగా నడుచుకోవాలని, బలవంతపు చందాలు వసూలు చేయరాదని హెచ్చరించారు. మండపాల్లో పూజా కార్యక్రమాలతో పాటు ఎటువంటి ప్రోగ్రామ్స్ అయినప్పటికి రాత్రి 10 గంటల లోపు ముగించాలని, అన్ని శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకుని వాటిని జతపరిచి పట్టణ పోలీసు స్టేషన్‌లో సమర్పించాలని ఆదేశించారు.

## మండల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

**విద్య, వైద్యం మౌలిక వసతులు అందించడమే లక్ష్యం**

**-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

ములకలపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:





స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం మండల అధికారులతో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపిడిఓ మహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పనుల పురోగతి మరియు పారిశుద్ధ్యంపై చర్చించారు. అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ విద్య, వైద్యం, మౌలిక వసతులు అందించడమే నా లక్ష్యమని అన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల్లో సమస్యలు ఎప్పటికిప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అందరం కలిసి పనిచేద్దాం, ప్రజలకు మంచి సుపరిపాలన అందిందామని అన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లారావు, ఎంపిఓ లక్ష్మయ్య, ఎఇలు సురేష్, ఆర్అండ్‌బి ఎఇ లక్ష్మణ్ నాయక్, పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక రాళ్ళ చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే రాగమయి

**కల్లూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త**

అతి భారీ వర్షాల కారణంగా కల్లూరు మండలలోని ఇటుకరాళ్ళ చెరువుకు గండిపడటంతో సోమవారం స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా చౌదరి, ఆర్డిఓ, మండల అధికారులు, తహశీల్దార్ పులి సాంబశివుడు, ఇరిగేషన్ ఈఈ లక్ష్మీనారాయణ, ఇరగేషన్ డీఈ రాజరత్నం, ఎస్సై షాకీర్‌తో కలిసి స్వయంగా పరిశీలించారు. భారీ వర్షాలతో ఇటుక రాళ్ళ చెరువుకు గండి పడి పంట పొలాలన్నీ జలమయ్యమయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగం ప్రభాకర్ చౌదరి, ఏనుగు సత్యంబాబు, మండల యువ నాయకులు ఆలకుంట నరసింహారావు, తురాబ్ అలీ, ఎస్‌కె. ఉస్మాన్, ఎస్‌కె. బాజి, హనుమతండా మాజీ సర్పంచ్ మోహన్ నాయక్, కుసునూరి బాల నాగేశ్వరరావు, గురవయ్య, తోట సుబ్బారావు, భూక్యా శివకుమార్ నాయక్, మాధవ, బానోతు పంతులు, బైర్ల కాంతారావు, బి. రవి,



ఎనుముల రాము యాదవ్, ఎస్‌కె. మైబు, ఆయకట్టు రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

**కల్లూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి వేడుకలను సోమవారం కల్లూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వైఎస్సార్ ఉమ్మడి రాష్ట్రంలో పరిపాలన సమయంలో ప్రజలకు చేసిన సేవలను కొనియాడుతూ నివాళులర్పించారు. పేరువంచ, కల్లూరు తదితర గ్రామాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్కినేని రమేష్, సత్యంబాబు, దామాల రాజు, అప్పిరెడ్డి, ఉబ్బన శ్రీను, బీరవల్లి మఘు, కృష్ణారెడ్డి, పేరువంచ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లంకాసాగర్ ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

**పెనుబల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

భారీ వర్షాల కారణంగా లంకాసాగర్‌లోని చింతలకుంట చెరువు అలుగు పడటంతో అక్కడ పరిస్థితులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ సోమవారం అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు డీఈ, ఈఈ, ఎఈ, తహశీల్దార్ ప్రతాప్,ఎస్సై, ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, పెనుబల్లి మండల, లంకాసాగర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జేవీఆర్, పివిఎల్ కాలనీ సమస్యలను పరిష్కరించండి

### ఏఐటియుసి నాయకులు

**సత్తుపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్‌కాస్టు గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలు,మరియు పివి. నర్సింహారావు సెంటినరీ కాలనీలో కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి పలు సమస్యలను ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్‌కు ఫిట్ కార్యదర్శి నర్సింహారావు ఆధ్వర్యంలో ఏఐటియుసి నాయకులు సమస్యలను వివరించడం జరిగింది. అందులో ఎన్టీఆర్ కెనాల్ దుర్గంధంగా ఉందని, కెనాల్ బ్రిడ్జి మరమ్మతు, కాలనీ దగ్గరలో ఉన్న శ్మశాన వాటిక చుట్టూ కాంఫౌండ్ వాల్ నిర్మించాలని మరియు కమ్యూనిటీహాల్ ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ తదిర సమస్యలను పీవో దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఏఐటియుసి నాయకులు సమస్యలను పీవో సానూకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి ఎస్. సుధాకర్, ఉపాధ్యక్షులు ధార భీమయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్య ప్రకాష్, శ్రీనివాస్, అశోక్, ఉపేంద్రాచారి, కె.వెంకటేశ్వర్లు, రామ సుబ్రహ్మణ్యం, మల్లిఖార్జున్, రవి, తిరుపతి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**సత్తుపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ,స్వర్గీయ డా. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా జ రిగాయి. సత్తుపల్లి ప్రధాన రహదారి పక్కనే ఉన్నటువంటి డా. వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు విగ్రహం వద్దకు వెళ్లి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి, దయానంద్‌లు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి మన నుండి దూరమై 15 ఏళ్లు అయినప్పటికీ ఆయన పాలనలో ప్రజలకు చేసిన పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని వారు అన్నారు. ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి పాలనలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పేదలు, విద్యార్థుల భవిష్యత్ కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడు వైఎస్. రాజశేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్యే డా. రాఘమయి , డా. మట్టా దయానంద్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తోట సుజలారాణి,ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సొసైటీ వైస్ చైర్మన్ గాదె చెన్నారావు, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, కంటే నాగలక్ష్మి, దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు పింగలి శామ్యూల్, కమల్‌పాషా, మందపాటి ముత్తారెడ్డి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నవారిలో ఉన్నారు.




## ఖమ్మంపాటి నాగేశ్వరరావును నేటి ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోండి

### - పదవీ విరమణ సభలో ఎంపిడిఓ

**తల్లాడ, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త**



పంచాయితీ రాజ్ శాఖలో నాలుగు దశాబ్దాలు పనిచేసి పదవీ విరమణ పొందిన ఖమ్మంపాటి నాగేశ్వరరావును నేటి ఉద్యోగులు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఎంపిడిఓ యం. చంద్రమౌళి కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ఏపూరి రామారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ పంచాయితీరాజ్‌శాఖ అంటే ఎంతో కీలకమైందని, నిత్యం ప్రజలతో ఉండి, ప్రజాసమస్యలు తీర్చాల్సిన బాధ్యత కార్యదర్శులపై ఉందని, నాగేశ్వరరావు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ సమయపాలన పాటిస్తారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీత నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను పేదరికాన్ని జయించానని, విధి నిర్వహణలో తనకు ప్రతి ఒక్కరు సహకరించే వారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో కాని, ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాల్లో కాని ముందుగా తనకు కేటాయించిన పనిని పూర్తి చేస్తారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ సిబ్బంది, జర్నలిస్టులు, ఉపాధి సిబ్బంది, నాగేశ్వరరావు బంధుమిత్రులు ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరెండెంట్ వాణిశ్రీ, కానిస్టేబుల్ టి. నరసింహారావు, సీనియర్ అసిస్టెంట్ మధుకర్‌రెడ్డి, ఏపిఓ కోటయ్య, కిన్నెర ఆనందరావు, జర్నలిస్టులు ఎండి. బహదూర్, టికె. ప్రసన్నన్, దాసరి శ్రీను, తల్లాడ కార్యదర్శి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## పుల్లయ్య బంజర్‌లో ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**కల్లూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో సోమవారం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, అలాగే భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రక్తదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బుర్రి లక్ష్మణ్, బుర్రి రవి, పెద్దబోయిన దుర్గ మోహన్, కిష్టంశెట్టి దుర్గ, గౌతం, ఉప్పు లక్ష్మణ్, పసుపులేటి మల్లేశ్వరరావు, కరుణాకర్, నీలం రాజు, రంగు సందీప్, వాసంశెట్టి రంగారావు, దుగ్గిదేవర సాయి తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన మహానీయుడు వైఎస్ఆర్

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, గింజల నరసింహారెడ్డి**

కామేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన మహానీయుడు డాక్టర్ వైఎస్ఆర్ అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మండలఅధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,మాజీ ఎంపిటిసి రాంరెడ్డి జగన్నాథరెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.కామేపల్లిమండల పరిధిలోని ముచ్చర్ల,మద్దుల పల్లి,పండితాపురం, కామేపల్లి తదితర గ్రామాల్లో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహా నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ,వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పేదలకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మండుటెండను సైతం లెక్కచేయకుండా పాదయాత్ర చేసి 2పర్యాయాలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాష్ట్రంలోని రైతులు, కర్షకులు, పేదలు అన్ని వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అదే విధంగా కృషి చేసిన ఘనత వైఎస్ఆర్‌దే అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్,ఆరోగ్యశ్రీ, రైతులకు రుణమాఫీ, ప్రాజెక్టులు, 108 అంబులెన్స్ లాంటి చారిత్రాత్మక పథకాలు కార్యక్రమాలు చేపట్టి పార్టీల కతీతంగా ప్రతి పేదవాడికి ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందించిన మహానీయుడు వైఎస్ఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు



దేవెండ్ల రామకృష్ణ, ధరావత్ అనురాధ, నల్లమోతు వెంకట నర్సయ్య,రాయల భాస్కర్‌రావు,జిల్లా నాయకులు షేక్ ఫత్తే అహ్మద్,బానోత్ నరసింహానాయక్,ధనియాకుల హనుమంతరావు,నాగండ్ల జగ్గయ్య,మడిగ సందీప్,అజ్మీర రాందాస్ నాయక్,అజ్మీర అర్జున్,దొడ్డిగర్ల సుందరం,అజ్మీర కృష్ణ,గండు సాగర్,ముక్తి సాంబశివరావు,కొర్ర రాములు తదితరులుపాల్గొన్నారు.




# వరద ముంపు బాధితులను వెంటనే ఆదుకోవాలి

**-మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య డిమాండ్**

నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్తః




వరద ముంపుకు గురై నష్టపోయిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, నష్టపోయిన రైతులకు పంట నష్టపరిమరం చెల్లించాలని, వరద ముంపు బాధితులకు పునరావాసం, ఆహారం సరఫరా, వైద్య సదుపాయాలు తక్షణమే కల్పించాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య డిమాండ్ చేసారు. వరద ముంపుకు గురైన సుర్దేపల్లి, రామచంద్రాపురం, నాచేపల్లి గ్రామాలలో సోమవారం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకుల బృందం పర్యటించారు. వరద ముంపుకు గురై ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలలోని బాధితులను వారు కల్సి పరామర్శించి, ఓదార్చారు. నాచేపల్లిలో వరద ఉధృతికి గురైన రోడ్డును పరిశీలించారు. సుర్దేపల్లి-కిష్టాపురం రోడ్డును పరిశీలించారు. పంట నష్టం, ప్రస్తుత పరిస్దితులను గురించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మరికంటి రేణుబాబు, మాజీ సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల బిఆర్ఎస్ నాయకులు అనగాని నర్సింహారావు, కొండగాని వెంకటేశ్వర్లు, తోళ్ళ శ్రీను, తోళ్ళ బాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలి

**సంక్షేమ అధికారి జె.వేణు**

కామేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ హెడ్యూల్డు కులాల బాలుర వసతి గృహంలో పల్లె దావఖాన (హెల్త్ వెల్‌నెస్ సెంటర్) ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.డాక్టర్ సౌజన్య,వైద్య సిబ్బంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.మందులను పంపిణీ చేశారు.ఆరోగ్య పరమైన సలహాలు,సూచనలు చేశారు.70 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య వివరాలను నమోదు చేసి వారికి హెల్త్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సంక్షేమ అధికారి జె.వేణు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆరోగ్యంగా ఉండి విద్యా రంగంలో రాణించాలని కోరారు.ఈ శిబిరంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు,ఎఎన్ఎంలు అరుణ,మీనా తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంటలలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

**కామేపల్లి ఏవో బి.తారాదేవి**

కామేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



అధిక వర్షాల వలన రైతులు పంటలలో యాజమాన్య పద్ధతులను పాటించాలని ఏవో బి.తారాదేవి కోరారు. కామేపల్లి మండలంలో సోమవారం క్షేత్ర పర్యటన నిర్వహించి వరి,పత్తి, మిర్చి,మొక్కజోన్న రైతులకు అధిక వర్షాల నేపథ్యంలో పంటలలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు.పొలం నుండి మురికి నీరు తొలగించాలని అన్నారు.మందుల పిచికారిని తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని సూచించారు.రైతులు విద్యుత్ తీగలు,స్థంభాలు, చెరువులు,నీటి కుంటలకు దూరంగా ఉండాలని అన్నారు.ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నందున చెట్ల కింద ఉండవద్దన్నారు.అదే విధంగా గొర్రెలు,మేకలను కూడా చెట్ల కింద ఉంచకూడదన్నారు. రైతులు గాదె నాగయ్య,తోట రాము,అజ్మీర శంకర్,అజ్మీరా రాంసింగ్,భూక్యా కిషన్,జి.తిరుమలయ్య, ఏ.శివ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత రోడ్లు నిర్మించాలి

రుద్రంపూర్, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:

రుద్రంపూర్ పంచాయతీలో అంతర్గత రోడ్లు లేకపోవడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు బురదమయంగా మారి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రుద్రంపూర్ పంచాయతీలోని బారెక్స్ ఏరియాలో రోడ్డు సమస్య తీవ్రంగా ఉందని, సింగరేణి సివిల్ అధికారులకు, పంచాయతీ కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి వెంటనే సిమెంట్ రోడ్డును ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ తప్పిదం వల్లే డబుల్‌బెడ్‌రూం ఇళ్ల దుస్థితి ఇలా ఏర్పడింది

**- అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

చంద్రుగొండ, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:



గత బీఆర్ఎస్ ప్రరభుత్వం తప్పిదం వల్లే డబుల్‌బెడ్‌రూం ఇళ్ల దుస్థితి ఏర్పడిందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. సోమవారం డబుల్‌బెడ్‌రూం ఇళ్ల వరద బాధితులను పరామర్శించారు. గత ప్రభుత్వాల తప్పిదాల వల్లే ఇల్లు కురుస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ చేతి పంపు, మరుగుదొడ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు., వరదలు వచ్చే సమయంలో ఇల్లు వదిలి అధికారులు కల్పించే శిబిరంలో ఉండాలని బాధితులకు సూచించారు. గత ప్రభుత్వం తప్పిదాలను కప్పి పుచ్చుకునేందుకు ఇళ్ల చుట్టూ ప్రహరీగోడ కట్టి చేతులు దులుపుకుందని అన్నారు. అయినా నీటి ప్రవాహం ఇళ్లలోకి చేరుతుందని, భయంతో ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశల వారీగా సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఆయన వెంట తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్, గోవింద్‌రెడ్డి, కృష్ణారెడ్డి, భోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, ఏడుకొండలు, సారేపల్లి శేఖర్ పాల్గొన్నారు.

# వరద ముంపు గ్రామాలను సందర్శించిన సిపిఎం నేతల బృందం

నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్తః



చెన్నారం, సుర్దేపల్లి గ్రామాలలో వరద ముంపుకు గురై నష్టపోయిన పంటలను సోమవారం నేలకొండపల్లి మండల సిపిఎం కమిటి బృందం నాయకులు సందర్శించి పరిశీలించారు. పాలేరు ఏటి వద్దున వరదలలో కొట్టుకుపోయి మునిగి నష్టపోయిన పంట పొలాలకు ప్రభుత్వం ఎకరానికి రూ.30వేలు ఆర్ధిక సహాయం అందచేయాలని, మేటలు వేసిన పొలాలలో మేటలు తొలగించడానికి రూ.50వేలు చొప్పున ఆర్ధిక సహాయం అందచేయాలని వారు డిమాండ్ చేసారు. చెన్నారం, సుర్దేపల్లి, రామచంద్రాపురం, పైనంపల్లి గ్రామాలలో దాదాపు 6వందల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగిందని బాధిత రైతులు చెప్పారన్నారు. పంటనష్ట పోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని, వరద ముంపు వలన నష్టపోయిన బాధితులకు వెంటనే తగిన సహాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, పెద్దిరాజు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలను పరిష్కరించాలి





## కలెక్టర్ జితేశ్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్2 – ప్రభాతవార్త:**

ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను కలెక్టర్ పరిశీలించి సంబందిత శాఖల అధికారుల ఎండార్సు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన పాల్గొన్నారు.

**ప్రజావాణి ఆర్జీల్లో కొన్ని**

– జూలూరుపాడు మండలం మాచినపేట గ్రామానికి చెందిన బి.ప్రవీణ్ అనే యువకుడు తన చిన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోయారని ఇంటర్ వరకు చదువుకున్న తనకు ఏదైనా ఉద్యోగాన్ని ఇప్పించాలని అందించిన వినతిపత్రాన్ని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారికి పంపించారు.

– రుద్రంపూర్ ప్రాంతానికి చెందిన జోగు చంద్రావతి వీకే7 విస్తరణలో ఇంటిని కోల్పోయిన తనకు వందగజాల ఇంటిస్థలాన్ని ఇచ్చారని, ఇల్లు కట్టుకునేందుకు ఇందిరమ్మ పథకంలో అవకాశాన్ని కల్పించాలని అందించిన వినతిపత్రాన్ని హౌసింగ్‌శాఖకు ఎండార్సు చేశారు.

– పాల్వంచ నవభారత్, గాంధీనగర్‌కు చెందన విద్యార్థులు, స్థానికులు తమ ఏరియాలో కోతుల బెడదను నివారించాలని అందించిన వినతిపత్రాన్ని మున్సిపల్‌శాఖకు పంపించారు.

– చర్ల మండలం ఎర్రంపాడు, కిష్టారాంపాడు, బూరుగుపాడు గ్రామాలకు చెందిన మూల ఆదివాసీలు తమకు ఎస్టీ కుల దృవీకరణ పత్రాలను నిలిపివేశారని హైకోర్టును ఆశ్రయించామని, న్యాయస్థానం ఆదేశాల మేరకు కుల దృవీకరణ పత్రాలను అందించాలని కొరగా సంబందిత అధికారులకు ఎండార్సు చేశారు.

– చుంచుపల్లి మండలం రుద్రంపూర్ ఎస్ఆర్‌టీ కాలనీకి చెందిన పూసల రఘు వీకే 7విస్తరణలో ఇంటిని కొల్పోయిన తమకు వందగజాల ఇంటిస్థలాన్ని కేటాయించారని తాము ఇళ్లు కట్టుకునే పరిస్థితిలో లేనందున ఐదులక్షల ఆర్థికసాయం, ఇందిరమ్మ ఇంటిని ఇప్పించాలని ఇచ్చిన దరఖాస్తును హౌసింగ్‌శాఖకు ఎండార్సు చేశారు.



# ప్రజల మనస్సులో చెరగని ముద్ర వైఎస్‌ది

**-వైఎస్ విగ్రహాన్ని నివాళులర్పించిన భట్టివిక్రమార్క**

**- ఘనంగా వైఎస్ వర్ధంతి**

**మధిర, సెప్టెంబర్2 ప్రభాతవార్త**

ఉమ్మడి రాష్ట్రప్రజల మదిలో చెరగని ముద్రవేసుకున్న మహానాయకుడు దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని డిప్యూటీ సిఎం మల్లుభట్టివిక్రమార్క అన్నారు. సోమవారం వైఎస్ వర్ధంతిని పురష్కరించుకుని మధిరపట్టణంలోని వైఎస్సార్ జంక్షన్‌లో ఉన్న ఆయన విగ్రహానికి భట్టి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఆయన చేపట్టి అమలుచేసిన పలు సంక్షేమ పథకాలు ప్రతీగ్రామంలో ప్రతీ ఇంట్లో వైఎస్‌ను గుర్తుచేసుకునేలా ఉన్నాయని, ఆయన ప్రజల మనసుల్లో చెరగని ముద్రవేసుకున్న మహానాయకుడని ప్రస్తుతించారు. పేద వర్గాలకు అండగా ఉండే కాంగ్రెస్‌పార్టీ దేశంలో సుస్థిర ప్రజాసంక్షేమ పాలనను అందిస్తుందేందుకు నిదర్శనంగా రాష్ట్రాన్ని హరితాం ధ్రప్రదేశ్ లక్ష్యంగా ముందుకు తీసుకువెళ్లారని ఆయన కొనియాడారు. రాష్ట్రానికి ఆయన ఆకాంక్షించిన ఆశయసాధన దిశలో ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ప్రజాప్రభుత్వం కృషిచేస్తున్నదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం ఆయన నిర్ధేశించిన మార్గమే తాము ఆచరిస్తున్నామని అన్నారు. భౌతికంగా ఆయన మన ముందు లేకున్నా ఆయన పథకాలతో ప్రతీ ఒకరి మనసులో, మనలోనే ఉన్నారని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో : మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ ఆధ్వర్యంలో వైఎస్ వర్ధంతిని నిర్వహించారు. వైఎస్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వేమిరెడి ్డశ్రీనివాసరెడ్డి, కోనధనికుమార్, తూమాటినవీన్‌రెడ్డి, దారాబాలరాజు, టివిరెడ్డి, అనిల్‌నెహ్రూ, పాటిబండ్ల సత్యంబాబు, పారుపల్లి విజయ్, వంశీ, రంగా శ్రీనివాసరావు, తన్నీరు రామకృష్ణ, కటికల సీతారామిరెడ్డి, పులిబండ్ల చిట్టిబాబు, గుర్రాల శ్రీనివాసరెడ్డి, తలుపుల వెంకటేశ్వర్లు, రమణనాయక్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



# నీటమునిగిన వరి, పత్తి పంటలను పరిశీలించిన జేడీఏ

**మధిరరూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**

గత రెండురోజులుగా కురిసిన భారీ వర్షాలకు మండలంలోని మాటూరుపేట గ్రామంలో నీటమునిగిన పత్తి, వరి పొలాలను సోమవారం జిల్లా వ్యవసాయశాఖ అధికారి డి.పుల్లయ్య, ఏడీఏ విజయచంద్ర సందర్శించి పరిశీలించారు. దెబ్బతిన్న పత్తి, వరి పంటలకు సంబంధించి నష్టాన్ని ప్రాథమిక అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించటం జరుగుతుందని జేడీఏ పరిశీలించారు. అలాగే రేషన్‌కార్డు లేని రైతుల కుటుంబసభ్యుల నిర్ధారణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. షెడ్యూల్ ప్రకారం రేషన్‌కార్డు లేని రైతులు ఆయా గ్రామాల్లో ధ్రువీకరణ పత్రంతోపాటు కుటుంబసభ్యుల ఆధార్, లోన్ అకౌంట్ జీరాక్స్‌లు, పట్టాదారు పాస్‌పుస్తకం నకలు వంటి వివరాలతో మండల వ్యవసాయ అధికారికి లేదా విస్తరణ అధికారులతో అందజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు డీఎన్‌కే.శ్రీనివాసరావు, అనిల్‌కుమార్, ఏఈవోలు నిఖిత, అమృత, వంశీకృష్ణ, సుష్మా, రైతులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో 1 లక్షా 14 వేల టన్నుల బొగ్గుకు అంతరాయం



**5.10 లక్షల క్యూబిక్ మీటర్లు మట్టి పనులకు అటంకం**

**సత్తుపల్లిలో 316 మి.మీటర్ల వర్షపాతం నమోదు**



**సత్తుపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంగా గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాకాల కారణంగా జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ గనులకు పెద్ద ఎత్తున వర్షపునీరు చేరడంతో బొగ్గు మరియు ఓబీ పనులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు గనిలో శని, ఆది, సోమ మూడు రోజులపాటు కురుస్తున్న వర్షాల ప్రభావంగా పై రెండు ఓసీల్లో 1 లక్షా 14 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడగా, పై ఓసీల్లో ఓబి (ఓవర్ బర్డెన్)5.10 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీతకు తీవ్ర ఆటంకం కలిగింది. పై ఓసీలో విపరీతమైన నీరు చేరడం వల్ల దారులన్నీ బురదమయంకావడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఓసీల్లోకి చేరిన నీటిని పైపుల సహాయంతో వెలికి తీయడానికి ప్రాజెక్టు అధికారులు ప్రహ్లాద్, ఎంవి. నర్సింహారావులు నిమఘ్నమయ్యారు. సత్తుపల్లిలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షం 316 మి.మీటర్ల వర్షపాతం నమోదైటన్లు అధికారుల లెక్కలను తెలుస్తుంది. ఇంత విపరీతమైన వర్షం గతంలో ఎన్నడూ కురిసిన దాఖలాల్లేవని, మండలంలో మధ్యదార ప్రాజెక్టు అయిన బేతుపల్లి చెరువుకు సామర్థ్యాన్ని మించి అధనంగా 1 అడుగు నీరు చేరడం వల్ల అలుగుపడి నీరు తమ్మిలేరు చెరువుకు వృథాగా పారుదల అవుతుందని అధికారులు తెలిపారు. వర్షాలు ఎడతెరపి లేకుండా కురుస్తున్న దృష్ట్యా ప్రజలు అవసరం ఉంటే తప్ప అనవసరంగా ఇళ్లల్లో నుండి బయటకు రావద్దని, అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ అధికారులకు సూచించారు.

# గోదావరి పరివాహక ప్రాంతాలు మరింత అప్రమత్తంగా ఉండాలి

## : కలెక్టర్ జితేశ్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్2 – ప్రభాతవార్త:**

గోదావరి పరివాహా ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సూచించారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు మరొక రెండురోజుల పాటు వరద ఉదృతి ఉండే అవకాశం ఉందని ఈ క్రమంలో గోదావరి నీటిమట్టం పెరుగుతుందని ప్రజలు వీటిని దృష్టిలో ఉంచుకొని మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా అశ్వాపురం, భద్రాచలం, బూర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం, మణుగూరు, పినపాక మండలాల పరిధిలోని లోతట్టు గ్రామాలకు చెందిన ప్రజలు గోదావరి వరద ప్రవాహాన్ని గమనించి తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. అధికారులు ముంపు ప్రాంత గ్రామాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైన రెస్క్యూ బృందాలు, మరబోట్లను సమకూర్చుకోవాలన్నారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తంచేయాలన్నారు. అత్యవసర సమయాల్లో పునరావాస కేంద్రాలకు తరలించేలా వాహనాలను సిద్ధం చేసుకోవాలని, పునరావాస కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన నిత్యవసర వస్తువులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.